www.suryaa.com
సూర్య
వైయస్సార్ కడప జిల్లా
అన్నమయ్య జిల్లా
శుక్రవారం 06 డిసెంబర్ 2024 : పేజీలు 8

## ప్రశంసా పత్రం అందుకున్న మల్లు సుబ్బనరసారెడ్డి



పుల్లంపేట, మేజర్ న్యూస్ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంచాలకులు క్రిష్ణ కిషోర్ చేతులు మీదుగా పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏడి క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ మీ సంఘం ద్వారా చేసిన కార్యక్రమాలు చాలా గొప్పగా చేస్తున్నారని, మీసంఘం ద్వారా భవిష్యత్తులో విభిన్న ప్రతిభావంతులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. మల్లు సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ మా సేవలను గుర్తించి అన్నమయ్య జిల్లా నుండి ఉత్తమ సేవా పత్రం అందించినందుకు జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది ఒక స్ఫూర్తిదాయకమైనదని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మాయొక్క దాతలకు, మా సంఘ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, సూపరిండెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్ గారూ...

# ఇది మీకు తగునా....!

**చిరువ్యాపారులంటే చిన్న చూపా..**

**దుకాణం ముందు చెత్తను చిరువ్యాపారితో ఎత్తించడం తగునా?**



దుకాణందారునితోనే చెత్తను ఎత్తి వేయిస్తున్న కమిషనర్



అధికారులు ఏర్పాటు చేసిన డస్‌బిన్‌ను అపహరించిన దుండగులు

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్‌లో భాగంగా గత రెండు రోజుల కిందట ప్రధాన రహదారి వెంబడి తినుబండారాలు చేసుకునే చిరు వ్యాపారి దుకాణం వద్ద చెత్త పడి ఉండడం గమనించిన కమిషనర్ ఆ చిరు వ్యాపారి వేశాడనే నెపంతో పలువురి అధికారుల ముందు అతనిచే చెత్త ఎత్తించడం పట్ల పలువురు చిరు వ్యాపారి అంటే కమిషనర్‌కి ఇంత చిన్న చూపాఅని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు.. పదిమందిలో ప్రత్యేకించి చెత్త ఎత్తించడం వల్ల అతని మనోభావాలు దెబ్బ తినవా అని పలువురు సిటిజెన్లు విచారం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే గత రెండు రోజుల కిందట ప్రధాన రహదారి అయిన నెల్లూరు రోడ్లో మార్నింగ్ వాక్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ తోటి సిబ్బందితో కలసి నెల్లూరు రోడ్డు ప్రధాన రహదారి కావడంతో రోడ్ల వెంబడి చిరు వ్యాపారులతో పాటు తోపుడుబండ్లపై వ్యాపారం నిర్వహించే వారు అధికంగా ఉన్నారు. దీనికి తోడు దుకాణాలు ముందు భాగంలో పదుల 6లో

### 7న ఉపముఖ్యమంత్రి

# పవన్‌కళ్యాణ్ జిల్లాకు రాక

**ఏర్పాట్లు పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, కలెక్టరేట్, మేజర్‌న్యూస్: మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఈ నెల 7న జిల్లాకు రానున్నారనీ, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ హై స్కూలు (మెయిన్)ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి సీటింగ్ కెపాసిటీ ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులను తగు సూచనలు, ఆదేశాలను జారీచేశారు. అధిక సంఖ్యలో విద్యార్థులు, పబ్లిక్ రెప్రెజెం టేటీవ్స్, తల్లీదండ్రులు రావడం జరుగుతుందని తాగునీటి వసతి, ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్వీన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఈవో మీనాక్షి, స్కూల్ హెచ్.ఎం. నాగమణి, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు చంద్రశేఖర్, కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

## ఆరోగ్య కేంద్రాలపై చర్యలు షురూ

**చాందిని హాస్పిటల్‌కు తాళం**

**నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చర్యలకు రంగం సిద్ధం**

**రాజంపేట హాస్పిటల్‌పై సమాచారం సేకరిస్తున్న అధికారులు**

**అనుమతి లేని వాటిపై కొరడా తప్పదు అంటున్న అధికారులు**



రాజంపేట, మేజర్‌న్యూస్ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై, ఆర్.ఎం.పి డాక్టర్లపై చర్యలు మొదలయ్యాయి. ఇప్పటికే రాజంపేటలో ఉన్న ఇలాంటి వాటిపై అధికారులు సమాచారం సేకరించి చర్యలకు రంగం సిద్ధం చేశారు. కొన్ని రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య పత్రికలో శంకర్ దాదా ఆర్ఎంపి పేరుతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం 4లో

# ఎక్కడి చెత్త అక్కడే



**పన్నులు ఫుల్, పనులు నిల్**

**ఒక్కరోజు ఆఫీసులో.. రెండు రోజులు సెలవుపై**

**ఇది మున్సిపల్ అధికారి పని తీరు**

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారులు మారిన రాజంపేట పరిస్థితి ఇక ఎప్పటికీ ఇలాగే ఉండేలా ఉంది. మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలు ఎన్నిసార్లు తమ వీధుల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరిన తాత్కాలిక మరమ్మతులే తప్ప శాశ్వత పరిష్కారాలు చేయడం లేదు. కొన్ని సందర్భాల్లో తెలిపిన సమస్యను పరిశీలించే అవకాశమే లేకుండా ఉంది. రాజంపేట పట్టణంలో ఏ వీధిలో చూసిన మురికి కూపాలు కుప్పలు తెప్పలుగా ఉంటాయి. ఏదో ఉదయాన్నే రావడం ఉన్న చిత్తు కాగితాలను మున్సిపల్ సిబ్బందిచే తొలగింప చేయడం తప్ప కాగితాలను ఎత్తిన తర్వాత అక్కడున్న బురద మట్టిని, పూడికతీత కోసం తెరిచిన స్లాబు బండలను అలాగే వదిలి వేయడం ద్వారా చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారుతుంది. వర్షపు నీటి వల్ల ఆ బురద మరింత దుర్గంధం వెదజలతో రోడ్లపై ప్రవహిస్తుంది. వర్షం ఆగిన తర్వాత ఆ దుర్గంధం రోడ్లపై అలాగే పేరుకుపోతుంది. పట్టణంలో ఎన్నో చోట్ల కాలువల పుడికలు తీయడానికి కాలువలపై ఉన్న స్లాబులను తొలగించి వాటిని అలాగే తెరిచి వేస్తున్నారు. వీటిపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన వాటిని పట్టించుకోవడం లేదు. ఈ విషయాలపై పలుమార్లు అనేక కథనాలు ప్రచురిం చిన మున్సిపల్ అధికారులు నిమ్మకునీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఒక ఆఫీసులో ప్రధాన అధికారి పనితీరు సరిగ్గా లేనప్పుడూ ఆ ఆఫీసులో ఉన్న సిబ్బంది పనితీరు ఏ విధంగా ఉంటుందో ఊహించు కోవచ్చు. ఇందుకు ప్రధాన ఉదాహరణ రాజంపేట మున్సిపల్ కార్యాల యం. మున్సిపల్ కమిషనర్ రెండు రోజులు పని దినాలు మూడు రోజులు సెలవుల్లో ఉంటారు. ఏరోజు ఆఫీసులో ఉంటారో ఏ రోజు సెలవు ప్రకటిస్తారో ఆ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికే సరైన సమాచారం ఉండదు. ఇక రాజంపేటపట్టణ సమస్యలు అంటారా ఆయనకు 4లో

# బ్రాహ్మణ కార్పొరేషన్ బడ్జెట్ కేటాయింపు పై హర్షం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్లో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 218 కోట్ల రూపాయలు కేటాయిం చడం పట్ల కడపజిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పీవీఎస్.వి.ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. వేం పల్లిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన బడ్జెట్‌లో వివిధ కార్పొరేషన్లకు కేటాయింపు ల తోపాటు మంత్రి సబిత బ్రాహ్మణ కార్పొరేషన్ కేటాయింపు వివరాలను ప్రకటించడంతో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయింపు పై ఉన్న అనుమా నాలు తొలగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తము తోరాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులకు వివిధ పథకాల ద్వారా లబ్ధి కలిగించవచ్చునని ఆయన అన్నారు. వివిధ కార్పొరేషన్లలో ఇస్తున్న సబ్సిడీ రుణాలు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మ ణులకు కూడా ఇవ్వాలని ఈ మేరకు మంత్రి ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పథకాల రూపకల్పనలో జిల్లా ఉన్న బ్రాహ్మణ సంఘాలకు ప్రాతినిధ్యము ఇవ్వాలని బ్రాహ్మణ సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపు తున్న ఆదరణ మరువలేనవినీఆయనకు బ్రాహ్మణ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని త్వరితగతిన బడ్జెట్ కేటాయింపు అమలయ్యే విధంగా మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# రాయచోటి ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బి.ఎస్. రమణా రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: రాయచోటి పట్నంలోని కొత్త పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహమ్మద్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవే టు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షు లు బి.ఎస్. రమణారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇజాజ్ అహ్మద్ గుండెపోటుతో మరణించాడని ప్రధానోపాధ్యాయుడు చెప్తుండగా మృతుని భార్య తన భర్తను విద్యార్థులు దాడి చేసి చంపేశారని ప్రకటించడం అను మానాలకు తావిస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరి గణించి సమగ్ర విచారణ జరిపి దోషులను చట్ట ప్రకారము కఠినంగా శిక్షించాల ని ఆయన కోరారు. పిల్లల్లో పెరిగిపోతున్న క్రమశిక్షణ లోపాన్ని సరిదిద్దేందుకు, పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడానికి పాఠశాలల్లో అమలయ్యే విధంగా ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప దీక్ష- శబరిమల యాత్ర శుభపరినామం

### జేసిఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్



పులివెందుల, మేజర్‌న్యూస్ : కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు 41 రోజులు దీక్ష నియమ నిష్టలతో మండల కాలం పూర్తి చేసి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి శబరిమల యాత్ర ప్రతి ఒక్కరికి శుభ పరిణయంగా ఉంటుందని పులివెందుల జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం పులివెందుల నుంచి శబరిమల కు చేపట్టిన మహా పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని మా శ్రీనన్న కు సంఘీభావంగా సత్యసాయి జిల్లా నల్లచెరువు నుంచి అయ్యప్ప స్వాములతో పాటు కొన్ని కిలోమీటర్లు పాద యాత్రలో భాగం అవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూసారా పరీక్షల మేరకు పంటలు వేసుకోవాలి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: భూసార పరీక్షల మేరకు పం టల సాగు ఎంతో లాభదాయకమని పేర్కొన్నారు కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఏ.వీరయ్య, గురువారం నాడు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఊటు కూరు నందు ప్రపంచ నేలల దినోత్సవం నిర్వహించారు,ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నా రు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల మరియు వాటి సంరక్షణ మీద మానవ మనుగడ సాగుతున్నదని మరియు వాటి సంరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు,ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో పర్యావరణ సమతుల్యత మరియు పర్యావరణ స్థిరత్వం కోసం,నేల ఆరోగ్యం,పరిరక్షణ, భూసార ఆధారిత సమగ్ర పోషక యాజమాన్యం ఎంతో అవసరమని తెలిపారు, సేద్యపు విభాగం శాస్త్రవేత్త సాయి మహేశ్వరి మాట్లాడుతూ వివిధ ఆరు తడి పంటల్లోనూ, పండ్ల తోటల్లోనూ భూసార పరీక్షల వలన ప్రయోజ నాలు, మట్టి నమూనా సేకరించవలసిన సమయము,మట్టి నమూనా సేక రించవలసిన పద్ధతి, మట్టి నమూనా సేకరించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసారం విశ్లేషణ పత్రం గురించి వివరించారు, అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేశారు,ఈ కార్యక్ర మంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి,శాస్త్రవేత్తలు మానస, విజ యలక్ష్మి, శిల్పకళ,సురేష్ కుమార్ రెడ్డితదితరులు పాల్గొని ప్రసంగించారు.

# తుంగాను పరామర్శించిన కడప ఎంపీ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు కౌన్సిలర్ తుంగ వెంకటరామిరెడ్డిని గురువారం కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. కౌన్సిలర్ తుంగ వెంక టరామిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు ఆపరేషన్ చేయించుకుని కొన్ని రోజుల క్రితం యర్రగుంట్లకు తన ఇంటికి వచ్చా రు. ఈ విషయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు ఎం.సుధీర్ రెడ్డిలు ఇంటికి వెల్లి తుంగ వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భం గా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ మాజీ సలహాదారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, వైఎస్ఆర్సిపి జయరామ కృష్ణారెడ్డి, చంద్రలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కడపకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక

### జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్ న్యూస్: ఈ నెల 7వ తేదీ శనివారం జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కడప లో పర్యటించినున్నట్లు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేది హైదరాబాదు నుంచి కడప ఎయి ర్ పోర్ట్‌కు చేరుకొని అక్కడి నుంచి కడప నగరం లోని మద్రాసు రోడ్ అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ చేరు కుంటారు. అక్కడ జరుగు అటెండ్స్ మేగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కడప నుంచి హైదరాబాదుకు తిరుగు ప్రయాణం చేస్తారని జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ తెలిపారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పై అవగాహన



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని ముసలి రెడ్డి పల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గురించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా వివిధ పంటల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య సహాయకులు డి. పావని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును విజయవంతం చేయండి

### తాసిల్దార్ ఈశ్వరయ్య



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండల తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 06 నుండి జనవరి 08 వరకు గ్రామాలలో రెవె న్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుం దని ఈ రెవెన్యూ సదస్సులను ఆయా గ్రా మాల రైతులు సద్వినియోగం చేసుకొని ఈ సదస్సును విజయవంతం చేయాలని తాసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు. అలాగే ఈ రెవెన్యూ సదస్సులో ప్రజల వద్ద నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులం దరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.రెవెన్యూ సదస్సులు షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తామని తహసీల్దార్,ఈశ్వరయ్య,అన్నారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పె క్టర్, గంగాధర్, మండల సర్వేయర్, ఆయా గ్రామాల వీఆర్వోలు విఏఏలు, సంబంధించిన అధికారులు పాల్గొంటారన్నారు.

# సచివాలయాల ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కలమల్ల, పోట్లదుర్తి గ్రామలలోని సచివాలయాన్ని యర్రగుంట్ల ఎంపీడీవో వెంకటరమణయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరుగుతున్న హౌస్ హెరీల్డింగ్ మ్యాప్ ను ఉద్యోగ బయోమెట్రిక్ విధానమును పరిశీలించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజా సమస్యల పైన నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందికి సూచించారు.

# రైతులకి ప్రపంచ నేల దినోత్సవంపై అవగాహన



రామసముద్రం మేజర్ న్యూస్: కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రపంచ నేల దినోత్సవంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ ఆయన మాట్లాడుతూ మన గ్రహం మనుగడ మట్టితో విలువైన లింక్‌పై ఆధారపడి ఉంటుంది. మన ఆహారంలో 95 శాతానికి పైగా నేలల నుండి వస్తుంది. మొక్కలకు అవసరమైన సహజంగా లభించే 18 రసాయన మూలకాలలో 15 వాటిని సరఫరా చేస్తాయి అన్నారు. అయితే వాతావరణ మార్పులు మానవ కార్యకలాపాల నేపథ్యంలో మన నేలలు క్షీణించబడుతున్నాయి. ఎరోషన్ సహజ సమతు ల్యతను దెబ్బ తీస్తుంది. అన్ని రకాల జీవులకు నీటి చొరబాటు లభ్యతను తగ్గిస్తుంది ఆహారంలో విటమిన్లు పోషకాల స్థాయిని తగ్గిస్తుంది. కనీస సాగు, పంట భ్రమణం, సేంద్రియ పదార్థాల జోడిం పు కవర్ పంట వంటి స్థిరమైన నేల నిర్వహణ పద్ధతులు, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కోతను కాలుష్యాన్ని తగ్గించడం నీటి చొరబాటు నిల్వను మెరుగుపరచడం. ఈ పద్ధతులు నేల జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తాయి, సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయి వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో కీలక పాత్ర పోషిస్తూ కార్బన్ సీక్వెస్ట్రేషన్ కు దోహదం చేస్తాయి. భూమిలోని మట్టిని పరీక్షించి మధ్యలో సామర్థ్యం తెలుసు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రం నందు గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యా శాఖ అధికారిని హేమలత శ్రీ ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా జరిగినది ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సోదర భావంతో మెలగాలని వారు దైవంతో సమానులని కొనియాడారు రామసముద్రం తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే హేమలత మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలు అన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపిరి. మండలంలో ఉన్న ప్రతి ఒక్క దివ్యాం గుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లయితే వారికి కావలసిన సౌకర్యాలు అన్నిటిని అందిస్తామని 10వ తరగతి చదివిన తర్వాత ఎవరైతే కాలేజీకి జాయిన్ జాయిన్ అయ్యే వారికి ఉచితంగా విద్యా సామాగ్రిని అందిస్తామని తెలియజేయడం జరిగినది. నారాయణ స్వామి మాట్లా డుతూ దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను గూర్చి వివరిం చడం జరిగినది కార్యక్రమంలో తల్లిదండ్రులు భవిత సిబ్బంది జాన్‌బాబు పుష్పరాజ్ మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పిల్లల ఆరోగ్యం దేశ వికాసానికి సౌభాగ్యం



పీలేరు మేజర్‌న్యూస్ పాఠశాల ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా గురువారం రమేష్ రెడ్డి తలుపుల ప్రాథమిక పాఠశాల పిల్లలకి రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దంత, చెవి, ముక్కు, గజ్జి, తామర, శ్వాసకోశ వ్యాధులు ఆరోగ్య సమస్యల్ని ప్రతి విద్యార్థికి పరీక్షించి, తర్వాత మంచి అలవాట్లు, రోజుకు రెండుసార్లు పళ్ళ సుభ్రత, గోళ్లు కత్తిరించడం, స్నానం, చేతులు శుభ్రత, ఆటలు ఆడడం, విద్యార్థికి ఎంతోమేలని, వివరించారు. కార్యక్రమంలో హెచ్.ఇ. కొండయ్య పర్యవేక్షకులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం రెడ్డి బి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతివృత్తులను ప్రోత్సహించడానికే పీఎం విశ్వకర్మ యోజన

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : చేతివృత్తులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకొచ్చిందని మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగాన గల భవనంలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ చేసిన పథకాన్ని ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా దాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ శంకారపు స్వాతి, చక్రపాణి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 రకాల చేతివృత్తు పనులవారు ఏడు రోజుల శిక్షణను పొందిన తరువాత ప్రభుత్వం అందజేసే రూ. 15 వేలు విలువచేసే టూల్ కిట్ ఉచితంగా పొందుతారన్నారు. రూ. లక్ష రుణం ఏడు రోజులకుగాను ప్రతిరోజు గౌరవ వేతనంగా రూ. 500 ఇవన్నీ కూడా వారు చేస్తున్నటువంటి చేతివృత్తి పనులను మరింత నైపుణ్యపరుచుకొని టెక్నాలజీని ఉపయోగించుకొని వారి వ్యాపారంలో అభివృద్ధి సాధించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ 18 రకాల చేతివృత్తుల వారికి, వారి సామర్థ్యాలను పెంచుకునే ఈ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని చేతివృత్తి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఎమ్మెల్యేకి డాక్టర్ స్వాతి చక్రపాణి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి భవననిర్మాణ అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగాల శ్రీనివాసులు, నాదెళ్ల శివ, ముసలికుంటనాగయ్య, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి), కెవి ఫౌండేషన్ చైర్మన్ టీవి రమణ, మంజునాథ్, పీఎం విశ్వకర్మ యోజనకి ముందుగా నమోదు చేసుకున్న 50మంది భవననిర్మాణ కార్మికులు, ధాత్రి ఫౌండేషన్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదు




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అవినీతి మరకలు అంటిస్తే ఉపేక్షించబోమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాత్రికేయులతో టిడిపి బిసి నాయకుడు రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి), మదనపల్లి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణారెడ్డి, ఒకటవ వార్డు ఇంచార్జ్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండల తహసీల్దార్ ఎమ్మెల్యేపైన పిర్యాదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మదనపల్లి మండల తహసీల్దారు అవినీతి వైఖరి వలన పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలతోపాటు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఆదేశాలు దిక్కరించడం సమంజసం కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాహితం కోసం పార్టీ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే పని చేస్తుంటే మహిళా అధికారి అవినీతికి తెరలేపి పార్టీకి చెడ్డ పేరు తీసుకురావడం తగదన్నారు. అవినీతి బురద అంటుకొన్న తహసిల్దార్ మదనపల్లి నుంచి తప్పుకుంటే గౌరవంగా ఉంటుందని హితవు పలికారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు విరివిగా చేపట్టడం జరిగిందన్నారు. మదనపల్లెను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అగ్రభాగాన నిలపడం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ప్రభాకర్, 31వ వార్డు ఇంచార్జి తమ్మిశెట్టి శ్రీరాములు, మిత్తిని శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహాపడిపూజ మహెూత్సవం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక అయ్యప్ప నగర్ నందు వెలసిన అయ్యప్ప దేవస్థానం నందు కేరళ తంత్రి మనోజ్ ఆధ్వర్యంలో మంగళ,బుధవారాల్లో భగవతి సేవా,మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా గణపతి హెూమం, కలశాభిషేకం, పడిపూజ మహెూత్సవం ఆలయ ఉత్సవ కమిటీచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేరళలో శబరిమల తరహాలోని రెండో శబరిమలగా ప్రసిద్ధిగాంచిన మదనపల్లి అయ్యప్ప దేవస్థానాన్ని కేరళ అయ్యప్ప దేవస్థానంలో తాంత్రికలే అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ భగవతి సేవ,పడిపూజ మహెూత్సవం కేరళలో చూడాలంటే ఖర్చుతో కూడుకున్నదని,కానీ మదనపల్లిలో మహిళలకు కూడా ఈ పూజను చూసే భాగ్యం కల్పించిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. ఆలయం ప్రస్తుతం ఎంతో అభివృద్ధి సాధించిందని,ముందు ముందు మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తా నన్నారు. ఈ పడి పూజకు అయ్యప్ప మాలదారులు, పట్టణ ప్రజలు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వరాల ఆంజనేయస్వామి ఆలయం వారిచే సాంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బాలుస్వామి, విజయలక్ష్మీ భాస్కర్, జర్మన్ రాజు, భగవాన్, రాజ్ భవన్ రాజా, జంగాల వెంకటరమణ, రైస్ మిల్ శశి కుమార్, హేమంత్,కేశవ,పోస్ట్ ఆఫీస్ రమణ, అమర, శివమూర్తి, వాసు, బాలకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# మిట్స్ ఎంసీఏ విభాగంతో గ్రాట్స్ టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ విభాగం వారు వైట్‌ఫీల్డ్ బెంగళూరులోని గ్రాట్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ – సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్,కన్సల్టింగ్, స్టాఫింగ్ అవుట్‌సోర్సింగ్ కంపెనీ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ గురుగుబెల్లి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అవగహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ లు, అకడమిక్ ప్రాజెక్టులు, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫర్‌లలో అవకాశాలను అందించడం, విద్యా వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. కోడింగ్ ఇంటర్వ్యూలలో రాణించడం, ప్రోగ్రామింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం పోటీ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ నైపుణ్యాలను పెంచుకోవడం కోసం విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పీజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన,విభాగాధిపతి డాక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు రెవెన్యూ సదస్సు : తహసిల్దార్ అమర్నాథ్

నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం నేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అమర్నాథ్ ప్రజల ను కోరారు. అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు 6వ తేదీన రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నాము. ప్రజలకు గల ఏ సమస్యలైన కార్యక్రమంలో నేరుగా పరిస్కరించుకోగలరు. మండలంలోని అన్ని పంచాయతీ ల్లో గల ప్రజలు తహసిల్దార్ కార్యాలయం నకు వచ్చి తమ సమస్యలు తెలియజేయవచ్చు అని అన్నారు. వాటిని త్వరిత గతిన పరిష్కరించే దిశగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.

# గొట్టుముక్కల రఘురామరాజుకు పదవి దక్కడం శుభసూచకం



మదనపల్లె, మేజర్ న్యూస్ : బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మనుగా గొట్టు ముక్కల రఘురామరాజు ఎంపిక కావడం శుభసూచికమని మదనపల్లె పట్టణానికి చెందిన టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యలమండి రాజారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడికి పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ గొట్టు ముక్కల రఘురామరాజుకు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మనుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ఆయన భవి ష్యత్తులోను మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. శనివారం విజయవాడలో జరిగే గొట్టుముక్కల రఘురామరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్య మంత్రి ని కలుసుకొని టిఎన్‌టియుసి కార్యక్రమాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో పార్టీ కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తా మన్నారు. టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా సమర్థవంతంగా సేవలను అందించిన వ్యక్తిని తిరిగి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మనుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపీ ఆనందన్‌కు మదర్ థెరిసా సేవారత్న పురస్కారం




మదనపల్లె, మేజర్‌న్యూస్ : గత 22 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులను, ఆటంకాలను ఎదుర్కొని సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్లుగా భావించి తన జీవితాన్ని అంకితం చేసిన మదనపల్లె చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ను ఆహ్వానించి కడప జిల్లా,పోరుమామిళ్ల గ్రామం మదర్ థెరిసా ఫౌండేషన్ నిర్వాహకులు సత్కరించారు. 2002లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారం భించి గ్రామీణ ప్రాంతాలలో విద్యా, వైద్య, ఆరోగ్యం, పర్యావరణం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మహిళా సాధికారత కోసం పాటుపడిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందం గ్రామీణ ప్రాంతాల్లో నిరాధారణ గురైన పిల్లలు కొరకు 2009 లో చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో చైతన్య బాలల అనాధా శ్రమం పునరావాస కేంద్రం కేవలం ఐదు మంది పిల్లలతో స్థాపించి నేటికి 450 మంది పిల్లలు సంస్థ నుండి లబ్ది పొంది బయటకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఆనంద వృద్ధా శ్రమం ద్వారా నిరాధారణకు గురైన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతూ తదనంతరం వారి అంత్యక్రి యలు చేపడుతు న్నారు. ఈ సందర్భంగా ఆనందన్ మాట్లాడుతూ మదర్ థెరిసా సేవారత్న పురస్కారంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని, చిట్టా విజయ్ ప్రతాప్ రెడ్డికి, చిట్టా రవి ప్రకాష్ రెడ్డికి, చిట్టా గిరి ప్రణీత్ రెడ్డికి, మదర్‌థెరిస్సా ఫౌండేషన్ యాజమాన్యం సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# కొత్తపేట పాఠశాలలో అతిథి భోజనం



పుల్లంపేట, మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట నందు ఉప్పుతోళ్ల కృష్ణయ్య చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పిల్లలందరికీ అతిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మల్లికార్జున పాఠశాల సిబ్బంది వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలకు అతిథి భోజనం ఏర్పాటు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామ జ్యోతి సుభద్రకు మరో జాతీయ పురస్కారం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : గత 25 సంవత్సరాలుగా వివిధ రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగాను కేంద్ర ప్రభుత్వం విభావాని వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లలో గ్రామజ్యోతి సొసైటీ నిర్వహించిన అనేక కార్యక్రమాలను విభావాన్ని ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ సెమినారులో గ్రామజ్యోతి సొసైటీ నిర్వహించిన కార్యక్రమాల గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం చేత నిర్వహించబడుతున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం అస్సాం రాజధాని గౌహతిలో నవంబర్ 2024, 30వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుండి బి.సుభద్ర పాల్గొనడం హాజరయ్యారు. ఇందులో దేశంలోని అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల నుండి మదనపల్లి నుండి హాజరైన బి.సుభద్ర గ్రామజ్యోతి సొసైటీ చేసిన సేవా కార్యక్రమాలను తన ప్రజెంటేషన్ ద్వారా తనని ఒక ఉన్నతమైన ప్రజెంటేషన్ ఆమెకు అవార్డు ఇవ్వడం జరిగింది. డైరెక్టర్ డాక్టర్ ఎన్.రాజీవ్,అక్షయ డాక్టర్ సుజిత్,విజయ్ కుమార్,పాలక్కాడ్ కేరళ డాక్టర్ అన్నపూర్ణ సింగ్,డైరెక్టర్ సి ఫ్ టిఆర్ఐ మైసూర్ విభాన విభావని టీమ్ మెంబర్లకు గ్రామజ్యోతి సొసైటీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జాతీయ అవార్డు 28 రాష్ట్రాలలో మంచి పేరును గౌరవాన్ని గుర్తింపును కల్పించింది.

# ఉపాధ్యాయుడు ఎజాస్ అహమ్మద్‌కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణం కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎజాస్ అహమ్మద్ భౌతిక కాయాన్ని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. గురువారం కడప నగరంలోని కాగితాల పెంటలోని వారి నివాసంలో ఉంచిన ఉపాధ్యాయుడి భౌతిక కాయాన్ని శ్రీకాంత్ రెడ్డి సంద`ర్శించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఎజాస్ అహమ్మద్ మృతి సంఘటన దురదృష్టకరం, విచారకరమని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతని మృతి పట్ల సంతాపం తెలిపి, వారి కుటుంభ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా వుంటామన్నారు.

# గోప గుడిపల్లిలో నేడు రెవెన్యూ సదస్సు



రామాపురం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోపగుడిపల్లి రెవె న్యూ గ్రామ పరిధిలోని భూ సమస్యలు రెవెన్యూ సమస్యలు పౌర సరఫరా సం బంధించిన సమస్యలు పరిష్కారానికి శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేయడం జరుగు తుందని తాసిల్దార్ రామాంజ నేయులు తెలిపారు గోపగుడిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని నాగరాజుపల్లి గొల్లపల్లి పాత మేదర పల్లి కాంపల్లి దళితవాడ అడపాల మాలపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

# ఎక్కడి చెత్త అక్కడే...

(మొదటి పేజీ తరువాయి)

అసలే పట్టవు. ఆయనకు ఉన్నదల్లా నోటి దురుసు పట్టణ సమస్యలపై నిర్లక్ష్యమే. ఓ అయ్యప్ప స్వామి మాలధారం చేసిన స్వామిపై అసభ్యకర పదజాలంతో దూషించాడు అన్న వివాదం కూడా చెల్లరేగింది. ఆయన మున్సిపల్ అధికారిగా ఉండేది రాజంపేట పట్టణ సమస్యలు పరిష్కరించడానికి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడానికి కాదా ఆయన నెల నెల జీతాలు తీసుకునేది. ఆ సమస్యలే పరిష్కరించ లేనప్పుడు రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎందుకు..? ఆ కార్యాలయం ఎందుకు? అసలు మున్సిపాలిటీ ఎందుకు.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రజల సమస్యలపై పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నీట మునిగిన వరి



కేవి పల్లి మేజర్ న్యూస్ పది రోజులుగా తుఫాను కారణంగా కోట్లాది రూపాయలు విలువచేసే వరి పంట నీటిమునిగాయి .దాదాపు ఐదు లక్షల ఎకరాలలో ఆరు నెలలకు మునుపు రైతులు వారినట్లు వేసుకున్నారు. నెలకు మునుపు 50 శాతం రైతులు పంటను కోసి నూర్పిడి చేసి ఆరబెట్టి ఇండ్లకు చేర్చుకున్నారు. నెల ఆలస్యంగా వేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను కారణంగా రైతుల నష్టపోయారు. ఒక ఎకరానికి అన్ని ఖర్చులు కలిపి సుమారు 40 వేల రూపాయలు ఖర్చు చేశారు. 15 రోజులకు మునుపు పంట నూర్పిడి చేసి కళ్ళలలో వేసి వాటిపై పట్టలు కప్పిపట్టారు. ఆ వరి ధాన్య కూడా తడిచి మొలకవేత్తయి, టమోటో మిర్చి బెండ వంకాయ వంటి ఆకుకూరలను పండించిన రైతులు వాటిని కోసి మార్కెట్లోకి తెచ్చి అమ్ముకోలేక పోయినందున కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి ఏ కూరగాయలు తీసుకున్న కిలో నూరు రూపాయలు అమ్ముడుపోతున్నాయి. ఈ సంవత్సరం జూన్ జూలై నెలలలో వేసిన వేరుశనగ కాయలు వర్ష భావ కారణము వల్ల పంటలు చేతికి రాక రైతులు నష్టపోయారు. ప్రస్తుతం వరి పంట చేతికొచ్చే సమయానికి తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయారు.

# అబ్దుల్ ఖాదర్‌కు ప్రశంసా పత్రం



రాజంపేట, మేజర్‌న్యూస్ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంచాలకులు కృష్ణ కిషోర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న రాజంపేట విభిన్న ప్రతిభా వంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్. ఈ సందర్భంగా ఏడి క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవని భవిష్యత్తులో మీ సేవలను విభిన్న ప్రతిభావంతులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ మా సేవల ను గుర్తించి అన్నమయ్య జిల్లా నుండి ఉత్తమ సేవా పత్రం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాకు మా సంఘ సభ్యులకు మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్, సూపరిండెంట్ అనిల్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలపై చర్యలు షురూ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇందులో భాగంగా చాందిని మొలల ఆసుపత్రి కి తాళం పడింది. ఆర్ఎంపీ డాక్టర్ గా ఉంటూ అనేకమంది ప్రధమ చికిత్స కాకుండా వైద్యం, ఆపరేషన్లు చేస్తున్నారని, అనేక ల్యాబ్‌లకు అనుమతులు లేవని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఇప్పటికే పక్కా సమాచారాన్ని సిద్ధం చేసుకుని అతి త్వరలోనే అనుమతి లేకుండా, నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హాస్పిటల్స్ పై, ల్యాబ్లు మెడికల్ స్టోర్ లపై చర్యలు తీసుకునేందుకు రెడీ అయ్యారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ తమకు తెలిసిన విద్య కంటే ఎక్కువ విద్య ను వారిపై ప్రయోగిస్తూ, ప్రజల ప్రాణాలతో పాటు వారి ఆర్థిక స్థితిని కూడా దిగజారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే అధికారులు అతీతంగా వ్యవహరించి ఏవి హాస్పిటల్స్, ఏవి ప్రథమ చికిత్స కేంద్రాలు , ఏవి అనుమతులు ఉన్నాయి, ఏవి లేవో ప్రజలకు తెలిసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. మొత్తానికి నేటి దినపత్రిక సూర్య చొరవతో 30 ఏళ్లుగా డాక్టర్ ముసుగులో ఆర్ఎంపీ చేస్తున్న వైద్యం బట్టబయలు కావడం, అధికారులు చర్యలు తీసుకోవడం శుభ పరిణామం.

## బద్వేల్ పట్టణానికి తలమానికంగా ... అనంతగిరి ఓంకార క్షేత్రం..!



బద్వేల్, మేజర్‌న్యూస్. బద్వేల్ పట్టణంలోని అనంతగిరి దేవాలయాల సమీపంలోని అనంతగిరి క్షేత్రంలో ఓంకార స్థాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓంకారం ఆకృతి రూపంలో ఏర్పాటు చేయడం పట్ల బద్వేల్ పట్టణానికి తలమానికంగా మారిందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఓంకార స్థాపన కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారముతో లక్షలాది రూపాయలు వేచించి అనంతగిరి క్షేత్రంలో దాదాపుగా 45 అడుగుల భారీ విద్యుత్ దీపాల అలంకరణతో ఓంకారం ఆకృతిని ఏర్పాటు చేశారు. వివరాల్లో వెళ్ళితే రాష్ట్రంలో ఓంకార ఆకృతితో కలిగిన రూపాలు కలిగివున్న రెండు పుణ్య క్షేత్రాలను దర్శనమిస్తాయి మొదట శ్రీశైలం రెండవది విజయవాడ కనకదుర్గమ్మ పుణ్యక్షేత్రంలో ఓంకార ఆకృతులతో కలిగిన రూపాలు ఉన్నాయి. అదేవిధంగా పేరు ప్రఖ్యాతులుగాంచిన పుణ్యక్షేత్రమైనటువంటి అరుణాచలం క్షేత్రమునందు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి ఆలయ పై భాగంలో ఉన్న గిరిపై అఖండ జ్యోతిని వెలిగించే కార్యక్రమాన్ని తిలకించేందుకు లక్షలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నీ దర్శించుకునేవారు. అదేవిధంగా రాబోయే రోజులలో బద్వేల్ పట్టణంలో కూడా అదేవిధంగా ఏర్పాటు చేయాలని మహాశివుని పరమ భక్తులు సమావేశమై బద్వేల్ పట్టణంలో ఓంకార ఆకృతిని ఏర్పాటు చేసి కార్తీకమాసంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించాలని ధృడ సంకల్పముతో ఈ విషయా న్నిపట్టణంలో పెద్దలకు తెలపడంతో వారి సూచనల మేరకు ఆ నిర్మాణానికి సహకారం అందించేందుకు ఓంకార స్థాపన శాశ్వత సభ్యుల కమిటీని ఏర్పాటు చేసుకొని బద్వేల్ పట్టణంలో అత్యంత పరమపవిత్రమైన క్షేత్రమైనటువంటి అనంతగిరి కైలాస పర్వతంపై దాదాపుగా 45 అడుగుల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన ఓంకారం ఆకృతిని ఏర్పాటు చేసేందుకు సిద్ధపడ్డారు. పట్టణంలో 108 మంది ఓంకార స్థాపన శాశ్వత కమిటీ సభ్యులను ఏర్పాటు చేసుకొని వారి సలహాలు సూచనలతో బుధవారం ఓంకార స్థాపన కమిటీ ఆధ్వర్యంలో ఓంకార స్థాపన కార్యక్రమాన్ని వేద పండితుల సాక్షిగా సూర్యోదయపురము నుంచి అగ్ని హెూమాదాలు నిర్వహించి అనంతరం పూజారి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా అనంతగిరి కైలాస పర్వతంలో పచ్చని తోరణాల మధ్య అరటి పలకల వైభవంగా అలంకరించి చలవ పందిరిలో ఏర్పాటు చేసి ఓంకార స్థాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా స్థాపన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతగిరి కైలాస పర్వతం వద్దకు వెళ్లేందుకు భక్తుల కోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి ఆ దివ్య క్షేత్రాన్ని దర్శించుకునేలా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు ఎలాంటి ఇబ్బందులు గురి అవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది . ఓంకార స్థాపన కమిటీ సమన్వయముతో ఓంకార స్థాపన అత్యంత వైభవంగా నిర్వహించడం పట్ల ప్రజలు ఓంకార స్థాపన కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు . పూజారి కార్యక్రమాలు అనంతరం ఓంకారస్థాపన కు సహకరించిన శా శ్వత సభ్యులను ఆలయ పురోహితులు వేదమంత్రాలు ఆశీర్వచనలతో వారికి పూలమాలవేసి శాలవాల తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన ప్రజలు ఓంకార స్థాపన చేసిన స్థలం రాబోయే రోజులలో ఎంతో పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంగా వెలుగుతుందని అదేవిధంగా వచ్చే కార్తీకమాసంలో అరుణాచలం లో కార్తీక పౌర్ణమి అఖండ జ్యోతిని వెలిగిస్తారు అదేవిధంగా బద్వేల్ కైలాస చిత్రంలోని ఓంకార స్థాపన ఆశ్రమంలో కూడా అదేవిధంగా అఖండ జ్యోతిని వెలిగించేందుకు కమిటీ సభ్యులకి భగవంతుడు ఆశీస్సుల వల్ల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమము నిర్వహించేందుకు అన్ని అన్ని విధాల కృషి చేయాలన్నారు.అనంతరం కార్యక్రమానికి వచ్చినభక్త జనానికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఎప్పుడైనా పర్వతంపై ఓంకార ప్రాకృతిని విద్యుత్తులైట్లతో ఏర్పాటు చేయడం వల్ల పట్టణం నలుమూలల నుంచి ప్రజలు ఓంకారం ఆకృతిని వీక్షించే విధంగా విద్యుత్ దీపాలంకారాలతో ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఇంతటి మహెూన్నతమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఓంకార స్థాపన కమిటీ సభ్యులను పలువురు పట్టణ ప్రజలు అభినందించారు.

## ఘనంగా బర్సీ మహెూత్సవం



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పరిధిలో వెలసిన దర్గా-ఏ-గఫా రియాలో శ్రీ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి బర్సీ మహెూత్సవం ఘనముగా నిర్వహించారు. గురువారం దర్గా పీఠాధిపతి, సజ్జాదే నషీన్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో అశేష భక్తజన సందోహనం నడుమున బర్సీ మహెూత్సవాన్ని అంగరంగ వైభముగా నిర్వహించారు. పాత బస్టాండ్ సమీపంలోని గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో గంధమును ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాల నడుమ జరిగిన ఊరేగింపులో యువకులు వివిధ రకాల నృత్యాలు చేశారు. ఊరేగింపు దర్గా చేరుకున్న అనంతరం భక్తులు పీఠాధిపతి ఆధ్వర్యంలో స్వామివారి మజారులపై పూల చందర్ సమర్పించి. గంధం ఎక్కించారు. ప్రత్యేక ఫాతిహా నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి భక్తులందరికీ గంధం పంపిణీ చేశారు. నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరులు దస్తగిరి స్వామి, మౌలానా స్వామి, గౌస్ పాక్, జియా, ఇస్మాయిల్, సర్పరాజ్, మత పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బ్రతికినన్నాళ్లు ఇంతేనా...!



కాశినాయన, మేజర్‌న్యూస్ : అయ్యా..సారూ... మేము బ్రతినన్నాళ్లు ఇలాగే నీటిలో ఈదుకుంటూ బ్రతకాల్సిందే నా అంటూ ప్రజలు మండిపడుతున్నారు.కాశినాయన మండలం ఉప్పులూరు నుంచి నరసాపురం వెళ్లే ప్రధాన రహదారి ఎప్పుడు వర్షం వచ్చిన నీళ్లు అంతా రోడ్డుపైకి చేరి వాహనాలు వెళ్లేం దుకు దారి అనేది కనిపించిందని బట్టలు విప్పి ఆవతలకు నడుముల లోతు నీటిలో అష్టకష్టాలు పడి ఈదడం, నడవడం చేసి వెళ్లాల్సిందేనా అంటూ ప్రజలు మండిపడ్డారు. ఇటీ వల కురిసిన భారీ వర్షాల కార ణంగా రోడ్డుపూర్తిగా నీట మునిగింది. దీంతో వాహనదారుల రాకపోకలు పూర్తిగా అంతరాయం కలిగాయి. ఆ రహదారిలో వాహనదారులు వెళ్లాలంటే భయభ్రాంతులకు గుర వుతున్నారు. బ్రిడ్జి నిర్మించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించి మాకష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## వైవీయూ సిగలో మరో కాంస్యం



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: పశ్చిమ దక్షిణ అంతర్ విశ్వ విద్యాలయ పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో యోగి వేమన విశ్వవిద్యాలయానికి మరో కాంస్య పతకం లభించింది. దీంతో వైవీయూ మొత్తం మూడు పతకాలు సొంతం చేసుకుంది. కమలాపురం సియస్ యస్ ఆర్ అండ్ యస్ ఆర్.ఆర్ ఎం డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థి జి రాజశేఖర్ ం109 కేజీల విభాగంలో స్నాచ్లో 124 కేజీలు క్లీన్ జర్క్ విభాగంలో 171 కేజేలు మొత్తం 295 కేజీల బరువును ఎత్తి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాడు. ఇతను గత సంవత్సరం జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో రజత పతకం సాధించిన విషయం విధితమే. అలాగే ఇతను వేమన క్రీడా పుర స్కారం కూడా అందుకు న్నాడు.కాంస్య పతకంతో యూనివర్శిటికి మంచి పేరు సాధించిన జి.రాజశేఖర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి, స్పోర్ట్సు బోర్డు చైర్మన్ ఆచార్య కె. కిష్టారెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. రఘునాథరెడ్డి, వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రాల విభాగాధిపతి స్పోర్ట్ బోర్డు సెక్రెటరీ దాగి కె.రామ సుబ్బారెడ్డి క్రీడాకారుడిని అభినందించిన వారిలో ఉన్నారు.

## మదర్ తెరిసా సేవ రత్న అవార్డు అందుకున్న శ్రీనివాసులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత చైర్ పర్సన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, కలసపాడు సెంట్ ఆంటోనీ స్కూల్ కస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం, మదర్ థెరెసా విగ్రహమునకు పూలమాల వేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తా విజయ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల ప్రాంతంలో సేవా కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దియ్యాల శ్రీనివాసులుకు మదర్ థెరిసా సేవా రత్న అవార్డుతో సత్కరించారు. వారికి స్ఫూర్తిదాయకంగా ఆత్మీయ జ్ఞాపక ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నాకు మదర్ థెరిసాసేవా రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మదర్ థెరెసా ఫౌండేషన్ మెంబర్స్ చిత్తా ప్రజ్వ లారెడ్డి , డాక్టర్ చిత్తా అమితారెడ్డి, భాష, కాజా రఫీ మురళి కళ్యాణి తదితరాలు పాల్గొన్నారు.

## అర్బన్ సిఐని కలిసిన టిడిపి శ్రేణులు




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన అర్బన్ సి.ఐ టి.నరసింహుల ని గురువారం ఉదయం పులివెందుల తెదేపా నాయకులు షేక్. మహబూబ్ బాషా,నల్లగారి. భాస్కర్ రెడ్డి, షేక్ ఖాసిం వలి, గంగాధర్ రెడ్డి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ నరసింహులు ని శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ గారూ... మీకు ఇది తగునా....!

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్యలో ఆటోలు పాటు ఆర్టీసీ బస్సులులో వారి గ్రామాలకు వెళ్లేందుకు చిరు వ్యాపారుల ముందు సంచరిస్తూ ఉంటారు. వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు ఎక్కడి నుంచైనా తినుబండారాలు తెచ్చుకొని తిన్న తర్వాత చెత్తను రోడ్లపై వేయడంతో ఆ చెత్తంతా చిరు వ్యాపారుల దుకాణాల ముందు పడి ఉండడం వారికి శాపంగా మారింది. గతంలో మున్సిపల్ సిబ్బంది ప్రధాన రహదారుల వెంబడి ఎక్కువ జనాలు సంచరిస్తున్న పరిసరాలను గుర్తించి రోడ్లపై చెత్తను వేయకుండా అక్కడ మున్సిపల్ నిధులతోవేలాది రూపాయలు వెచించి మున్సిపల్ అధికారులు డస్ట్ బిన్లను ఏర్పాటు చేశారు. కొద్ది రోజులు ప్రయాణికులు చెత్తను రోడ్లపై వేయకుండా అధికారులు ఏర్పాటు చేశారు. డస్ట్ బినులను ఉపయోగించినప్పటికీ. కాలక్రమమైన అధికారులు పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారడంతో కొంతమంది దుండగులు ఆసరాగా తీసుకొని వాటిని దొంగలించి విక్రయించడం తెలిసిన నగ్న సత్యం. దీనికి తోడు ప్రధాన రహదారులు వెంబడి పనిచేస్తున్న సిబ్బంది షాపుల తెరవక ముందే తెల్లవారుజామున రోడ్డుపై ఉన్న దుమ్ము దూళిని ప్రధాన దుకాణాల ముందుకి తోయ్యడం పరిపాటిగా మారి మరల ఆచెత్తను సిబ్బంది పూర్తి స్థాయి స్థాయిలో తొలగించ కపోడంతో దుకాణదారులు ముందు భాగంలో చెత్త ఉండడం పరిపాటి గా మారింది. మున్సిపల్ సిబ్బంది ఆదేశాల మేరకు సాయంత్రం వేళలో వచ్చే వాహనాలలో చెత్తను వేస్తున్నప్పటికీ దుకాణదారులు తమ దుకాణాల ముందు శుభ్రపరచుకొని పని ముగించుకొని వెళ్ళిన అనంతరం రాత్రివేళ ప్రధాన రహదారుల వెంబడి నివేసిన చెత్త చెదారాలు గాలికి వారి దుకాణాల ముందు ఉండడం వల్ల అధికారులు పర్యటించినప్పుడు చిరు వ్యాపారాలు రోడ్లపై చెత్త వేస్తున్నారనే నేపంతో వారితోనే ఎత్తించడం చాలా బాధాకరమైన ఉన్నారు. పెద్ద అధికారి పర్యటించేటప్పుడు తప్ప క్రింద సిబ్బంది ఆయా వార్డులలో పర్యటించి మున్సిపల్ సిబ్బంది ద్వారా పూర్తిస్థాయిలో చెత్తను పట్టణం చెత్త రహిత పట్టణంగా అభివృద్ధి చెందుతుందని పలువురు స్థానికులు కోరుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎంతో శ్రమించి వార్డులలో పర్యటించి పారిశుధ్యం పై వారు సూచనలు ఇస్తున్నప్పటికీ సిబ్బంది సమన్వయంతో పని చేస్తే ఆయన అనుకున్న ఆశయాన్ని చేరుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు.

# రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి

## మండల తాసిల్దార్ :నాగేశ్వరరావు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పేర్కొన్నారు మండల తాసిల్దార్ నాగేశ్వరరావు, ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి ఆప్యాయంగా పలకరించి అర్జీల ను స్వీక రించాలన్నారు. మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం కనుక నిబద్ధతతో ప్రజలకు సేవలను అందించా లన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు,పూర్తి స్థాయిలో నిబద్ధతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, ఈ అంశాలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే ఒకరోజు ముందే సదరు గ్రామానికి వీఆర్ఏ, సర్వేయరు ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను తెలుసుకొని రెవెన్యూ రికార్డులను తీసుకొని వెళ్లి చూపించి,నిర్ణీత దరఖాస్తు ఫారంను అందచేసి వారితో సదరు రికార్డులలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు లేవని వారితో ధ్రువీకరించుకొని సమస్య లేదని రాత మూలకంగా నిర్ధారణతో సంతకం చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని మృతి ఘటన తీవ్ర దిగ్భ్రాంతి

## ఏపీ వైఎస్ఆర్ టిఏ పులివెందుల డివిజన్

పులివెందుల, మేజర్‌న్యూస్ : విద్యార్థుల దాడిలో ఉపాధ్యాయుడి (ఇజాస్, స్కూల్ అసిస్టెంట్, రాయచోటి) మృతి – ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, అన్నమయ్య జిల్లా రాయచోటి, జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి ఉపాధ్యాయుడు ఏజాస్. ఎస్ ఏ పి ఎస్ పై విద్యార్థులు మరణించేలా దాడి చేయడం, తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసే విషయం, విద్యార్థులు విలువలు, విచక్షణ లేకుండా గురువుపై (దైవం లాంటి వ్యక్తి) దాడి చేయడం సమాజానికి ఏ సందేశం అందిస్తుందని, తల్లితండ్రుల పెంపక లోపమా, బాలల హక్కు అంటూ విద్యార్థులకు ఇస్తున్న స్వేచ్ఛనా, గురువులంటే విలువలేని పోకడలా, హేయమైన చర్యగా భావిస్తూ, యావత్తు ఉపాధ్యాయ లోకం జాగరూకత గా ఉండాల్సిన ఘటన ఉపాధ్యాయుడి మరణాన్ని చింతిస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకోవడం జరుగుతుందని సికె. వెంకట్‌నాథ్ రెడ్డి. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు. పులివెందుల డివిజన్ వారు తెలిపారు.

# గురువును విద్యార్థులు చంపడం దారుణమైన ఘటన

## ఫ్యాప్టో నాయకులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రాయచోటి కొత్తపల్లె ఉర్దు హైస్కూల్ ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్ మృతిని నిరసిస్తూ ఫ్యాప్టో ఆద్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ చదువు చెప్పే గురువునే విద్యార్థులు చంపడం చాలా దారుణమైన సంఘటన అని, ఈ దారుణానికి పాల్పడిన విద్యార్థులను బహిరంగంగా ఉరి తీయాలని, ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని, ఈ సంఘటనపై ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, చనిపోయిన ఉపాధ్యాయుని కుటుంబానికి న్యాయము చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, నూనె శ్రీనివాసులు, వెంకట్రామిరెడ్డి, చంద్రహాసరెడ్డి, సురేంద్ర నాధరెడ్డి, పుల్లారెడ్డి, గురయ్య, కృష్ణయ్య, జయరామిరెడ్డి, సత్తార్, అబ్దుల్ హుసేన్, వారనాసి రవీంద్ర, చెన్నారెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న వరి పంట

## గ్రామాల్లో పర్యటించిన ఏవో



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోత దశలో ఉన్న వరి పంట నేలకొరిగింది గురువారం మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు వెలవలి తొండలదిన్నె టంగుటూరు కూలూరు కొట్టాల వెల్లాల గ్రామాల్లో వర్షాలకు నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం అందించాలని రైతులుఏవో కు విజ్ఞప్తి చేశారు ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు711 ఎకరాల్లోవరి పంట నష్టం అయినట్ల నివేదికలు పంపామని ఏవో తెలిపారు అధికారుల ఉత్తర్వుల మేరకు పంట నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేస్తామన్నారు శనగ పంటను పరిశీలించారు ఎక్కువ మోతాదులో వర్షం నమోదు అయితే శనగ పంట కూడా పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కడప పార్లమెంటు తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి పంట నష్టం ఏవోకు వివరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి నాయకుడు



కలసపాడు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజదాని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి బద్వేలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమస్యలపై వినతి పత్రం ఇచ్చి కార్యకర్తల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు కడప జిల్లా కలసపాడు మండల టిడిపి నాయకుడు, మాజీ సైనికుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి. తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బద్వేలు రాజకీయ సమస్యలకు, త్వరగా పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారనీ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారని ప్రహ్లాద రెడ్డి పేర్కొన్నారు.

# సేంద్రియ ప్రకృతి పద్ధతులను ఆచరించండి

## డిఏవో ఏ.నాగేశ్వరరావు



చాపాడు,మేజర్‌న్యూస్ : రసాయన ఎరువులు మందుల వాడకం తగ్గించి సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఏ. నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో నిర్వహించిన ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయన హాజరయ్యారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు విచ్చలవిడిగా వాడటం వలన పకృతిలోని జీవరాశుల మధ్య సమతుల్యత లోపించి నేలలో ఉన్న సారవంతమైన సూక్ష్మజీవులు, సేంద్రియ కర్బనము మరియు వానపాములు, నత్తలు, పీతల లాంటి జీవరాశులు నశిస్తూన్నాయని ఈ పరిస్థితులు మానవుల ఆరోగ్యము మీద మరియు పర్యావరణం మీద విపరీత ప్రభావాన్ని చూపిస్తున్నాయని తెలిపారు. కావున ప్రతి రైతు కృత్తిక పరిరక్షణ మీద అవగాహనతో రసాయన ఎరువులు, మందుల వినియోగం తగ్గించి సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించడం మేలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఏడిఏ కృష్ణమూర్తి, ఎంఏవో మ్యాగీ, కడప టెక్నికల్ ఏవో లక్ష్మణ్, వీఏఏ గోపిరామ్,పిపిఎల్ కంపెనీ సేల్స్ మేనేజర్ వరప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# బహిరంగ వేదిక పరిశీలన

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్. అమీర్ బాబు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 15 జరిగే చలో కడప జామీయాత్ ఉల్లమా యే హింద్ ఆధ్వర్యంలో దాదాపు 5 లక్షల మంది ముస్లిం మైనార్టీ సోదరులతో జరుగుతున్న బహిరంగ సభ వేదిక స్థలాన్ని ఆజాద్ నగర్ రింగ్ రోడ్డు వద్దా జయరాజ్ గార్డెన్స్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి .ఎస్. అమీర్ బాబు , జమాయత్ ఉల్మా ఏయే హింద్ జిల్లా మరియు రాయలసీమ ఇన్చార్జ్ పెద్దలు హమీద్ హుస్సేన్ పరిశీలించారు, అనంతరం ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగినది, బుకరి సాహెబ్, అబ్దుల్ రాయల్ కరీం ,నాసర్ వలి,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు ఛైర్మన్ పదవికి నాదెళ్ల విద్యాసాగర్ వన్నెతీసుకొస్తారు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ది మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఛైర్మనుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాదెళ్ల విద్యాసాగర్ ఆ పదవికి వన్నె తీసుకొస్తా రని టిడిపి పాలఏకరి సాధికార సమితి రాజం పేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బైగారి భారతి నాయుడు, టిడిపి సీనియర్ నాయ కులు బైగారి రాజా నాయుడులు కితాబు నిచ్చారు. గురువారం టౌన్ బ్యాంకు ఛైర్మన్ చాంబర్ నందు ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భారతి నాయుడు మాట్లా డుతూ గతంలో రెండు పర్యాయాలు టౌన్‌బ్యాంకు చైర్మనుగా పనిచేసి బ్యాంకు అభివృ ద్ధికి బాటలు వేశారన్నారు. ఆయన సమర్థతను గుర్తించి ఎమ్మెల్యే షాజ హాన్ బాషా మరోసారి టౌన్ బ్యాంకు ఎన్నికల్లో విద్యాసాగర్ ప్యానెల్ కు మద్దతు తెలపడంతో ముచ్చటగా మూడోసారి చైర్మనుగా విద్యాసాగర్ బాధ్యతలు స్వీక రించారన్నారు. డిపాజిట్లు పెంచడంతోపాటు సబ్సిడీ రుణాలు అందించి బ్యాంకును ఆయన అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు.వంద సంవత్సరాల చరిత్ర కలిగిన టౌన్ బ్యాంకు చరిత్రలో తొలిసారి ఏకగ్రీవంగా ఛైర్మెనుగా ఎన్నికై ఆయన చరిత్ర సృష్టించారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ (మహర్షి) తదితరులు పాల్గొన్నారు.

# మెగా పిటిఎం విజయవంతం చేయాలి



కె.విపల్లి మండలం డిసెంబరు 7వ తేదీన శనివారం రోజున మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో జరిగే తల్లిదండ్రుల సమావేశాల్ని ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని కె.వి పల్లి మండల విద్యా శాఖాధికారి శ్రీ పి.రెడ్డి భాషా గారు అన్నారు.నేడు స్థానిక ఆదర్శ పాఠశాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు తో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేసారు.అందరూ ప్రధానోపా ధ్యా యులు తప్పక అందరి తల్లిదండ్రులకు తెలియజేసి అందరూ హాజరయ్యేలా చూడాలని,షెడ్యూల్ ప్రకారం సమావేశం నిర్వహించి,చివరగా తల్లి దండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. ఈ సమా వేశపు ఫోటోలను కమిటీ చైర్మన్ లాగిన్ నందు తప్పక అప్లోడ్ చేయాలని తెలియ జేసారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ డిసెంబరు 7వ తేదీన శనివారం సమావేశానికి తప్పక హాజ రయ్యి తమ పిల్లల విద్యా విషయక అంశాలను పరిశీలించి, ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధికి తగు సూచనలు,సలహాలను అందించాలని పత్రికా ముఖంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో రెండవ మండల విద్యా శాఖాధికారి డి.సుబ్రమణ్యం రెడ్డి, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వై.వెంకటరమణ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పి లు ,మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు : తాసిల్దార్




పీలేరు మేజర్‌న్యూస్ అన్న మయ్య జిల్లా పీలేరు మండలంలోని 16 రెవిన్యూ గ్రామాలలోని 21 సచివాలయా లలో గ్రామ సదస్సులు ఈ నెల 6 నుండి వచ్చేనెల 8 వరకు సదస్సులు జరుగుతా యని తాసిల్దార్ భీమేశ్వరరావు గురువారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు తమ భూ సమస్యలను గ్రామసభలలో అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలని ప్రతిరోజు మండల కార్యాలయానికి మండల గ్రామ పరిపాలన అధికారి కార్యాలయానికి వెళ్లకుండా రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా ఈ సదస్సును నిర్వహించుటకు శ్రీకారం చుట్టారని తెలిపారు. డిసెం బర్ 6వ తేదీన మేళ్లచెరువు, 10 తేదీన తలపల 12వ తేదీన బోదుమల్లి వారి పల్లి 13వ తేదీన దొడ్డిపల్లి, 17న కాకులరంపల్లి,19,20 తేదీలలో రేగల్లు 24వ తేదీన ముడుపులవేముల 26వ తేదీన వేపుల బైలు 27,28,29,30,31వ తేదీన వరకు పీలేరు లోని ఐదు సచివాలయాలలో జనవరి 3వతేదిగూడ్రేవుపల్లి, 7 తేదీన అగ్రహారం,8 ముడుపులు వేముల, గ్రామ సచివాలయాలలో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ సదస్సులు ఉంటాయని, ఈ సదస్సులలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు సర్పంచులు ఎంపీపీలు ఎంపీటీసీలు జడ్పీటీసీల స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని భీమేశ్వరరావు తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

## ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి




రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట పట్టణంలో అన్నమయ్య జిల్లా మూడవ జిల్లామహాసభ సందర్భంగా ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి జిఎంసి కళ్యాణ మండపం దగ్గర వరకు ర్యాలీ అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అధ్యక్షతన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ అధ్య క్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోనూ ఇటు రాష్ట్రం లోనూ విద్యా రంగానికి నిధులు కేటాయింపుల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హాస్టల్ కు ఇవ్వాల్సిన మెస్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం బాగు పడాలంటే అధిక నిధులు కేటాయించి వివిధ రంగాల్లో ఉన్న అన్ని విధాల పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాయచోటి పాఠశాలలో జరిగిన దురదృష్టకర ఘటన మానవ విలువలకు తూట్లు పొడిచినట్లైంది. అనం తరం గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి. రమణ మాట్లాడుతూ విద్యారం గా సమస్యలు పరిష్కారం కోసం మేము కూడా పాల్గొంటామని అన్నారు. అనం తరం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ఆర్ఎస్‌యు కృషి చేయాలని వెంక టే శ్వర రెడ్డి అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్య క్షుడు ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు పడేకష్టం విద్యార్థులు గ్రహించి తోడుగానీడిగా ఉండాలని ఆయన అన్నారు. ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ జిల్లా మహాసభలకు ఆహ్వానం మేరకు విచ్చేసిన విద్యార్థులకు, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ప్రధా న కార్యదర్శి వంశీ. జిల్లా ఉపాధ్యక్షుడు హరిబాబు. జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ నాయక్.నాయకులు. మధు.సుకుమార్. ప్రమోద్‌కిరణ్ పాల్గొన్నారు.

# సేవా రత్న అవార్డు అందుకున్న గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణం లో ఉన్న గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె పార్థసారథి అయిన పోరుమామిళ్లలోని బ్లెస్సెడ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు మదర్ థెరీసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్స వం సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చేతులమీదుగా మదర్ తెరిస్సా సేవా రత్న అవార్డును గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఛైర్మన్ కె.పార్థసారధి అందుకున్నారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న తన సేవలు గుర్తిం చి అవార్డు ఇచ్చినందుకు నిర్వాహకులకు పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.

# తాసిల్దార్ జన్మదిన వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు మండల తాసిల్దార్ భీమేశ్వర రావు గురువారం రెవిన్యూ కార్యాలయంలో 62వ జన్మ దినో త్సవాన్ని జరుపుకున్నారు. కార్యాలయంలోని సిబ్బంది మండలంలోని అధికారులు, అనధి కారులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి అంద రికీ పంచి పెట్టారు. కార్యాలయంలోని సిబ్బంది పూలమాలలు వేసి దుశ్శా లవ తో సన్మా నించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, వీఆర్వోలు, పీలేరు ఎస్సై బాలకృష్ణ పాల్గొన్నారు.

# మట్టిని కాపాడుకుందాం భావితరాలకి బంగారు మట్టినిద్దాం



పుల్లంపేట, మేజర్‌న్యూస్ నేల దినోత్సవంలో భాగంగా పుల్లంపేట మండలం వతలూరు గ్రామ సచివాలయంలో మండల వ్యవసాయ అధికారి శ్రీఖర్ సార్ మరియు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో రైతులకు నేల దినోత్స వం ప్రాముఖ్యతను వివరిస్తూ వారి పొలంలో మట్టి పరీక్షలు జరిపిన పత్రాలను మండల వ్యవసాయ అధికారి చేతుల మీదుగా రైతులకు ఇవ్వడం జరిగింది. రైతులకి వారి సొంత పొలంలో మట్టి నమూనా సేకరించడం ఎలా డెమో చేసి చూపించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ పి. మస్తాన్ మాట్లాడుతూ మట్టిని కాపాడుకోవాలంటే పకృతి వ్యవసాయం చేయడం వలన సాధ్యమవుతుంది అని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రవీణ్ కుమార్, దిలీప్ కుమార్, లక్ష్మీదేవి, ఉదయభాను, పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# ఏడుగురు లాటరీ విక్రయదారులు బైండ్ ఓవర్



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు పట్టణంలో అక్కడక్కడ లాటరీ టికెట్లు అమ్ముతున్న వారిని ఎస్సై బాలకృష్ణకు అందిన సమాచార మేరకు ఆకస్మిక దాడులు జరిపి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని నిశితంగా తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న 53 750 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని నిందితులను మండల మేజిస్ట్రేట్ అయిన భీమేశ్వరరావు ఎదుట పీలేరు ఎస్సై బాలకృష్ణ నిందితులను హాజరుపరిచి నిందితులను బైండోవర్ చేయగా పూచి కత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ముబారక్, పాల్గొన్నారు.

# స్వాస్థ్య ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యసేవలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణం లోని నక్కలదిన్నె వద్ద ఉన్నది సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడు తున్న స్వాస్థ్య చారిటబుల్ హాస్పిటల్ నందు పద్మ విభూషణ్ ముంతాజ్ అలీ (శ్రీ ఎం) చేతుల మీదుగా ఇంటె న్సివ్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం గురువా రం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట రమణ మాట్లాడు తూ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కి సంబంధించిన విలువైన వైద్య పరికరాలను విరాళాలుగా అందజేసినటువంటి ఫస్ట్ సోర్స్ కంపెనీ, స్పైరూల్ ఫౌండేషన్ (పూణే),సిపిఆర్ గ్రూప్ (అమెరికా)కు ధన్యవాదములు తెలియ జేస్తున్నామన్నారు. అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిం చడమే మా ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో శ్రీ ఎం,ఫౌండేషన్ సెక్రటరీ మహేందర్,ట్రెజరర్ వెంకీ నటరాజన్,డాక్టర్ వెంకటరమణ,ఫస్ట్ సోర్స్ కంపెనీ ప్రతినిధులు శంకర మరియు రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం పెద్ద వీడు గ్రామం మజరా కొత్తపల్లె లో వెలసిన శ్రీ సీతారామచంద్రుల దేవాలయం ను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ తనిఖీ అధికారి శివయ్య ప్రకటన ఇచ్చారు. సదరు రిజిస్ట్రేషన్ పై ఎవరికైనా అభ్యంతరం ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజుల లోపు రాయచోటిలో జిల్లా దేవాదాయ అధికారి వారికి లిఖితపూర్వకంగా తెలియజేయగలరని విన్నవించడం జరిగింది.

# రెవెన్యూ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించండి



## కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: రెవెన్యూ సదస్సులపై రాజకీయ పార్టీలు ప్రజలకు ఉదాహరణ కల్పించి సదస్సులను విజయవంతమయ్యేలా సహకరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని విసి హాల్లో డిసెంబర్ 06 నుండి జనవరి 8 వరకు జిల్లాలో అన్ని గ్రామాలలో నిర్వహించబోయే రెవెన్యూ సదస్సులపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించ బోయే రెవెన్యూ సదస్సులపై అభిప్రాయాలు, సూచనలను ఇవ్వాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో భూసమస్యలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం మంచి పరిణామమని భవిష్యత్తు లో భూ సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. కొన్నిచోట్ల భూ ఆక్రమణలు బలవంతంగా భూములు లాక్కోవడం వంటి సమస్యలు ఉన్నాయని వీటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను వివిధ పార్టీల ప్రతినిధులు కోరారు. ప్రైవేటు భూముల సమస్యలు కుటుంబ సమస్యలుగా ఉంటాయని వాటిని రెవెన్యూ సదస్సులలో ఇవ్వవచ్చునని కలెక్టర్ను అడగగా కుటుంబ సమస్యలు ఆ కుటుంబం వారే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల తరపున వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సహకరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 501 గ్రామ పంచాయతీలలో రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఈ సదస్సుల గురించి ప్రజాప్రతినిధులు ప్రజలందరికీ తెలియజేసి విజయవంతం చేయాలని కోరారు. భూ సమస్యలను సదస్సులోనే పరిష్కరించేలా చేయడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఎటువంటి సమస్య ఉన్న రెవెన్యూ సదస్సుకు ప్రజలు రావచ్చని తెలిపారు. సదస్సుల ఏర్పాటుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలిపారు. ఇన్కమ్ సర్టిఫికెట్, మ్యుటేషన్ లాంటి రెవెన్యూ సేవలకు సదస్సు నిర్వహించబోయే రోజు ఆయా రెవెన్యూ సేవ ఉచితం గా అందించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రజ లందరికీ సదస్సులపై అవగాహన కల్పించి కార్యక్రమాలను విజయవంతమయ్యేలా చేసేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రతినిధి రవీంద్రారెడ్డి, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు జగన్మోహన రాజు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




రాజంపేట, మేజర్ న్యూస్ బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేస్తున్న "ఎజాజ్ అహ్మద్" గారిని సదరు పాఠశాలలోని విద్యార్థులు పాశవికంగా కొట్టి చంపిన అమానుష ఘటన పట్ల ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..ఉపాధ్యాయుని మృతి కి కారకులైన వారిని కఠినం గా శిక్షించాలని, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈరోజు సాయంత్రం ఐదు గంటలకి రాజంపేట ఎంఆర్సి కార్యాలయం నుండి తహసి ల్దార్ కార్యాలయం వరకు నిరసనగా క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ ఘటన పట్ల ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలని కోరారు.ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యం త్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత కొంత కాలంగా విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఆన్ లైన్ పనులు పేరుతో వేధింపులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్, చెంగల్ రాజు, వెంకట సుబ్బయ్య, నాగేంద్ర ,శివయ్య,శివ కుమార్, వినోద్ కుమార్,మాధవ మూర్తి, పాపయ్య, నాగరాజు, జనార్దన్,శివ కుమార్, వెంకటేశ్వర్లు, పోలయ్య, యోగానందం, నాగ శేఖర్, ఈశ్వరయ్య, ఈశ్వర రాజు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాది ఖానా




చిట్వేలి మేజర్న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలం గడుస్తూ ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పైన వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న అపవాదు వస్తున్నది ఆరోగ్య కేంద్రం పూర్తయి దాదాపు నెలల గడుస్తూ ఉన్నప్పటికీ కారణం ఏంటో తెలియదు కానీ ప్రారంభించడం మాత్రం ఆలస్యం అవుతుంది పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్షం వచ్చిందంటే మొత్తం కారడం, విద్యుత్ వైర్లు సరిగా లేకపోవడం అనేక అసౌకర్యాలతో అక్కడ వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్న మాట చెప్పాల్సిన అవసరం లేదు వైద్య సిబ్బంది మాటలలో తమకు నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ విధులు నిర్వహించుకునే విధంగా ప్రయత్నం చేయాలని అందుకు రాజకీయ పెద్దలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించే దానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు బాలింతలు ప్రెగ్నెన్సీ గల స్త్రీలు అక్కడికి ఎక్కువగా వస్తూ ఉంటారు ఏదైనా చిన్నపాటి ఆపరేషన్ చేయాలన్న అక్కడ భవనము పెచ్చులు ఊడి పోయి కనిపిస్తూ ఉంటుంది తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించవలసిందిగా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు లక్షల రూపాయలు వెచ్చించి ముస్లింలకు షాదీఖానా గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసి ప్రస్తుతం పూర్తి అయినప్పటికీ ఆ భవన ప్రారంభానికి కూడా ఆలస్యం జరగడం ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే వారికి సరైన ప్రదేశము లేక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే షాదీఖానా ప్రారంభానికి కూడా చర్యలు తీసుకోవాలి ప్రారంభించడానికి ఇంకా ఎన్నిరోజులు పడుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఎదురుచూస్తున్నారు తొందరగా భవనంప్రారంభించాలని వాళ్లు కోరుకుంటున్నారు

# యువగలం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీని త్వరగా నెరవేరుస్తాం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి భరోసా



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీ నందు 1600 మంది రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం టీచర్స్గా పని చేయుచున్నారు వీరందరూ గతంలో యువగలం పాదయాత్ర నందు నారా లోకేష్ని కలిసి వారి సమస్యలను వివరించారు, అందులోని ముఖ్యమైన సమస్య అయినటువంటి పార్ట్ టైం టీచర్స్ యొక్క ఉద్యోగ భద్రత మరియు జీతాల పెంపుదల పై యువగలం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చుమని రామ్ గోపాల్ రెడ్డి కి పులివెందుల సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీ గురుకులంలోని పార్ట్ టైం టీచర్స్ అందరూ మరొకసారి విన్నవించుకున్నారు, వీరందరికీ త్వరలోనే హామీని నెరవేరుస్తామని రాంగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు

# ఏజాజ్ అహమ్మద్ మరణం పై సమగ్ర విచారణ జరిపించాలి

## ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు మండల విద్యాశాఖాధికార్యాలయం ఎండిఓ ఆఫీస్ ఆవరణంలో చెన్నూరు మండల ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో అహ్మద్ స్కూల్ అసిస్టెంట్ మరణం పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ విషయం పైన రకరకాల వార్తా కథనాలు ప్రచారం చేయటం వలన వాస్తవాలు మరుగున పడే అవకాశం ఉందన్నారు. అందుకోసం ఎజాజ్ మరణం పై విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు క్షుణ్ణంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సంఘాలతోనూ ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారులతో సమగ్రంగా చర్చలు చేయాలని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థుల అభ్యున్నతి కోరుకునేది ఉపాధ్యాయులు అనేది ఈ సమాజం అధికారులు అందరూ గుర్తించాలన్నారు. విద్యార్థులను ఎప్పుడు కూడా ఉపాధ్యాయులు నిష్కారణంగా నిందించడం కానీ దాడి చేయడం కానీ కొట్టడం కానీ జరగదన్నారు.వారిని మంచి విద్యార్థులుగా పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతో మాత్రమే



అప్పుడప్పుడు చిన్నచిన్న దండనలు మనలాంటి రాయలసీమ జిల్లాలలో అవసరమనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ఈ జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి అన్నమయ్య జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడడం కోసము ఉపాధ్యాయ సంఘాలతోనూ మేధావులతోనూ ఎమ్మెల్సీలతోనూ విద్యార్థి సంఘాలతోనూ ఈ ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అపస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఎస్టియు నాయకులు వెంకటసుబ్బయ్య, పిఆర్టియు బాబురెడ్డి, ఆంజనేయులు, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, వీరనారాయణ, ఖాదర్ బాషా, గాయత్రి, శోభాలత, సుశీల, మేరీ సునీత, చిన్నపరెడ్డి శ్రీనివాసులు, వెంకటశివుడు జయరాజ్, బషీర్ అహ్మద్, లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య లక్ష్మిరెడ్డి,బాబు,ఖాజా మొయిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

18 నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# సాంకేతిక విద్యతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

కలికిరి మేజర్ న్యూస్ : సాంకేతిక విద్యతోనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాలిటెక్ ఫెస్ట్-2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మొదటి రోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, దానికి తగ్గట్లు విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించి మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు. పేద విద్యార్థులకు సైతం మెరుగైన విద్యను అందుబాటులో తేవడానికి కలికిరి లో సైనిక్ స్కూల్, జేఎన్టీయూ, అగ్రికల్చర్ హార్టికల్చర్ డిప్లమో ఇన్ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కళాశాలలో మరిన్ని కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరిన్ని సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి అలంకారంగా కాకుండా ప్రజాసేవ చేయడానికి అని, పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటానని, ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం యొక్క మేకింగ్ ఇండియా నినాదాన్ని మరియు యువతి యువకులలోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రపంచ స్థాయి ఆవిష్కరణలను అందించడానికి ఏపీ ప్రభుత్వం సాంకేతిక విద్య వారు పాలిటెక్ ఫెస్ట్ రెండవ దశను నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ 2024 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సాంకేతికంగా తమ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఇలాంటి ఫెస్టివల్ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫెస్ట్ కార్యక్రమానికి జిల్లాలోని14 కళాశాలల నుంచి 298మంది విద్యార్థిని విద్యార్థులు (82మంది అమ్మాయి లు217మంది అబ్బాయిలు ) 63మంది అధ్యాపకులు హాజరై 75ఆవిష్కరణలను ప్రజెంటేషన్ చేశారనిఅన్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఐడియాస్, అప్లికేషన్స్, నాలెడ్జ్, లీడర్షిప్ క్వాలిటీ డెవలప్మెంట్ లాంటివి మెరుగుపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను కిషోర్ కుమార్ రెడ్డి పరిశీలించి అవి ఎలా నడుస్తాయో విద్యార్థులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో యం. శివరామ క్రిష్ణ, ఇ.సి.ఇ. విభాగాధిపతి, బి. సాంబశివా రెడ్డి, ఇ.ఇ.ఇ. విభాగాధిపతి, డా. పి. రఘు, జనరల్ సెక్షన్ విభాగాధిపతి మరియు కళాశాల సిబ్బంది, వివిధ కళాశాల నుండి 59మంది విద్యార్థినిలు 67మంది విద్యార్థులు, పంచాయతీ ఈవో అశోక్, నాయకులు ఎర్రం రెడ్డి, సహదేవ రెడ్డి, ధరణి సత్యారెడ్డి, ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఆదినారాయణ రెడ్డి, అగస్తీశ్వర్, మానీరు రమణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

## తాసిల్దార్ మహేశ్వరి బాయ్

కలికిరి మేజర్ న్యూస్ : మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మహేశ్వరి బాయ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ వివాదాలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం నుండి మండలంలో ప్రారంభం అవుతున్న రెవెన్యూ సదస్సులలో భూ వివాదాలు, రీ సర్వే గ్రామస్థాయిలోని ఆయా సచివాలయాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించునున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం



కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి నందు గురువారం ప్రపంచ నేలల దినోత్సవాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. మంజుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మట్టి దినోత్సవంను 2013 నుంచి ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ సహకారంతో, ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ సాయిల్ సైన్స్ నిర్వహిస్తుందని తెలియజేశారు. మట్టి సమస్త ప్రాణులకు ఆధారమని నేల నుంచే వివిధ రకాల మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు పోషకాలను అందుకుంటాయని కావున కృత్రిమ మందులతో కలుషితం చేయకుండా, పద్ధతులు పాటించి నేల స్వభావాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. అన్నమయ్య జిల్లా వనరుల కేంద్రం, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుకు నేస్తమైన వానపాముల జాతిని సంరక్షించాలని, సేంద్రియ పద్ధతులైన పచ్చిరొట్ట ఎరువులు వాడాలని, వర్మీ కంపోస్టు తయారీ చేపట్టాలని, సేంద్రియ కర్బనం వలన ఉపయోగాలు వివరించారు. కలికిరి,ఇంచార్జ్ వ్యవసాయ అధికారి, నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి,పంటవిడిది మొదలగు అంశాలు మంచి దిగుబడులు తీసుకోవడానికి దోహదపడతాయని చెప్పారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి నేల రకాలను బట్టి పంటలు పండించే పద్ధతులను పాటించాలని అన్నారు. కె వి కే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, ఉద్యాన పంటలు వేసే ముందు ఖచ్చితంగా భూసార పరీక్షలు చేపించాలని సూచించారు. డాక్టర్ సోమశేఖర్ బాబు శాస్త్రవేత్త భూసార పరీక్షల కార్డులను అధికారుల ద్వారా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులు, వ్యవసాయ హార్టికల్చర్ పాలిటెక్నిక్, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పీరు సాహెబ్, డాక్టర్ మాధురి, కె.వి.కె సిబ్బంది అధికారులకు రైతులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కలికిరి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంపీపీ ఎస్ కలికిరి తెలుగు పాఠశాల యందు ఎంఈఓ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ . ఎస్ కరీముల్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నో ప్రయోజనాలు కల్పించడం జరిగిందని వారికోసం ఎంపీపీ ఎస్ పాఠశాల యందు భవిత సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జడ్పీ హెచ్.ఎస్ స్కూల్ నందు మరియు టీ చదివేవాళ్ళపల్లి నందు ప్రత్యేక ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని వారు పిల్లలకు చక్కని బోధనను అందిస్తున్నారని తెలియజేసారు, అదే విధముగా పాఠశాలకు రాలేని దివ్యాంగుల పిల్లల కోసం ప్రతి శనివారం హెూం బేస్డ్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు. పిల్లలకు ఎస్కార్ట్ సదుపాయం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథ మిక పాఠశాల హెచ్ఎం మురాషవల్లి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, రెడ్డి ప్రసాద్, సురేష్, రియాజుద్దీన్ లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధ్యాయులకు భద్రతా చట్టాన్ని కల్పించాలి

## ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక




రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుడిపై విద్యార్థులు దాడి చేయడంతో ఆయన మృతి చెందడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ఎజాజ్ అహ్మద్పై జరిగిన దాడిని ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని సంఘీభావంగా గురువారం రాత్రి రాయచోటి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం తల్లిదండ్రుల అతిగారాబంతో పిల్లలు అనైతిక మార్గాలను అవలంబిస్తున్న నేటి పరిస్థితులలో వారిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించే క్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల అమర్యాదగా వ్యవహ రించడం, గేలి చేయడం, మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా మాట్లాడ డం ఇంకా ముందుకెళ్ళి ఉపాధ్యాయులపైనే భౌతిక దాడికి దిగడం సమాజానికి అరిష్టమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయు లందరూ ఆందోళనలో ఉన్నట్లు వారు తెలియజేశారు. ఉపాధ్యాయ భద్రతా చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎక్కడైనా ఉపాధ్యా యుల పై ఆరోపణలు వస్తే సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలె తప్ప ఆరోపణ వచ్చిన వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకోవడంలో ఆలోచించాలని వారు కోరారు. కార్యక్రమంలో రాయ చోటి పట్టణంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని చంపడం హేయమైన చర్య




లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్పాధ్యాయుడిని విద్యార్థులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని ఉపాధ్యాయుల సంఘాల ఐక్యవేదిక నాయ కులు మందా నరసింహులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక లక్కిరెడ్డిపల్లి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు నిరసన తెలియజేశారు రాయచోటి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు ఎజాస్ అహ్మద్ ఉపాధ్యాయుడు చనిపోవ డం హేయమైన చర్యని ఉపాధ్యాయులకే రక్షణ లేకుండా పోయిన సమాజంలో సమాజం ఎటు పోతుందో తెలియని పరిస్థితి అనీ ఉపాధ్యాయులు భయభ్రాంతు లకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయే ప్రమాదం ఏర్పడి ఉందని దీనిపైన ప్రభుత్వం స్పందించి కఠినమైన చట్టాలు చేసి ఉపాధ్యాయులు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం చక్రి నాయక్, దేవళంపల్లి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల రాజు , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు వైఎస్ ఆర్ టి ఎ నాయకులు శివశంకర్ రెడ్డి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిటీఎం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్



పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్ : మదనపల్లె టూటౌన్ పోలీస్ స్టేషనులో విధులు నిర్వహిస్తున్న రవి కుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దతిప్పసముద్రం పోలీస్ స్టేషనులో గురువారం ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టా రు. పిటీఎం పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నరసిం హుడు ములకలచెరువు ఎస్ఐగా బదిలీ అయ్యారు.గతంలో పెద్దతిప్ప సముద్రం పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిం చడంతో మండలంపై ప్రత్యేక పట్టు ఉందని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, ఏదైనా సమస్యలో ఉంటే నేరుగా పోలీస్ స్టేషనుకి వచ్చి ఫిర్యాదు చేయాలని, మండలంలో అసాంఘిక కార్యకలా పాలకు తావు లేకుండా, పేకాట, బెల్ట్షాపులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టర్ చెమకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు



ములకలచెరువు మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మొల కలచెరువు గ్రామం దందు వారిపల్లి లేఔట్ లో గత ప్రభుత్వంలో 232 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది ఇందులో వివిధ దశల్లో చాలా వరకు నిర్మాణాలు అసంపూర్తి గా ఉండడంతో గతవారం ముందు ఆకస్మిక తనిఖీలు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారు లేఔట్ నందు ఇంకా ఇండ్లు కట్టని వాళ్ళ మరియు గుణాధివేసి నిలిపేసిన వారి ఇండ్లను ఎంక్వయిరీ చేయడానికి మండల బృందాన్ని ఆదేశించారు.. ఎంపీడీవో గారి పర్యవేక్షణలో హౌసింగ్ ఏ ఈ చక్రపాణి రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రశాంత్, కళ్యాణి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క లబ్ధిదారున్ని విచారించడం జరిగినది, వారి యొక్క సమస్యలను రిపోర్టు ద్వారా కలెక్టర్ గారికి అందజేయనున్నారు, అసంపూర్ణంగా ఉన్న ఇండ్లను డిసెంబర్ 31 లోగా పూర్తి చేయని యెడల అట్టి పట్టాలను పూర్తిగా రద్దు చేస్తారు... ఈ లేఔట్ నందు 112 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నవి, 86 బేస్మెంట్ లెవల్లో, 26 నాట్ స్టార్టెడ్ గాను ఉన్నట్లు అధికారులు గుర్తించారు త్వరలో వీరికి నోటీసులు కూడా జారీ చేయబడతాయని ములకలచెరువు మండలం హౌసింగ్ ఏఈ చక్రపాణి గారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏఈ హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## అర్బన్ సిఐని కలిసిన బిజెపి నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ సీఐగా నరసింహులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు. మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడాలని దొంగతనాలు హత్యలు మానభంగాలు ట్రాఫిక్ సమస్యలు శాంతి భద్రతలు కాపాడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై నవీన్ , పులివెందుల మండలాధ్యక్షులు మురళి బిజెపి నాయకులు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రామచంద్ర, పాల్గొనడం జరిగింది.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌ను తరలిస్తే న్యాయం పోరాటం చేస్తాం

### జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే నిర్వహించాలని అమరావతికి తరలించే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి బలం సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం అన్ని విధాలుగా వెనకబడి ఉందని ఈ తరుణంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడప జిల్లాలోనే నిర్వహిస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇతర బ్యాంకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ విలీనం చేసి రాష్ట్రస్థాయి బ్యాంకింగ్ గా చేయడానికి స్వాగతిస్తోందన్నారు.కానీ రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగం ప్రజల ప్రయోజనం దృష్టిలో ఉంచుకొని ప్రధాన కార్యాలయాన్ని కడప లో ఉంచేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాంప్రదాయం ప్రకారం చూసినా, ఆర్థిక శాఖ మార్గదర్శకాల్లో తొలి ప్రాధాన్యత ప్రకారం చూసినా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడమే సరైందన్నారు. వ్యాపారం, టెక్నాలజీ, ఆర్బీఐ అనుమతించిన చెస్ట్ సౌకర్యం, సొంత భవనాలు, ప్రజా భవనాలు విలీనం అవుతున్న సప్తగిరి, చైతన్య గోదావరి, ఏపీ వికాస్ బ్యాంక్ కంటే మిన్నగా కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కే ఉన్నాయన్నారు.నూతన రాష్ట్రస్థాయి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పాలసీ, రుణ పరపతి విధానం, చిన్న పరిశ్రమలకు అందించే తోడ్పాటు, వృత్తి దారులకు, వ్యాపార వర్గాలకు అందించే తోడ్పాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాయలసీమ లాంటి వెనకబడిన ప్రాంతాల్లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఉంటేనే ఆ ఒరవడి కొనసాగుతుందన్నారు.కాబట్టి ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం విలీనం తర్వాత ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడప లోనే కొనసాగించాలని, ప్రజలకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయలే కానీ అన్యాయం చేయకూడదని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు హెచ్చరించారు.

## ఉపాధ్యాయుని మరణం దారుణం

### విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపమే బాల నేరస్తులు అవ్వడానికి కారణం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: రాయచోటి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చోటు చేసుకున్న విద్యార్థుల గొడవ సద్దుమణిచే తరుణంలో విడిపిస్తున్నది విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడు అనే విచక్షణ మరచి, దాడికి దిగడం, ఇజాజ్ అహమ్మద్ అనే ఉపాధ్యాయుడు మృతితో దేశానికి వెన్నెముకగా నిలవాల్సిన విద్యార్థులు బాల నేరస్థులు అవ్వడానికి కారణాలు ఏమిటో, లోపం ఎక్కడనో తెలుసుకోవాలి, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయుడే బాలల మార్గ నిర్దేశకుడు. అలాంటి మార్గ నిర్దేశకుల పై విద్యార్థులు దాడికి దిగే స్థాయికి దిగజారే పరిస్థితులు రావడం చాలా బాధాకరం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఇవే పరిస్థితులు కొనసాగితే, విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపిస్తే భవిష్యత్ తరాలకు చీకటి రోజులే అని, పిల్లలు ఎక్కువ సమయం గడిపేది తల్లిదండ్రులు.ఆ తరువాత ఉపాధ్యాయుల వద్దనే అని, పిల్లలు తప్పు చేస్తే దండించే క్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వాలని అప్పుడే విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు, క్రమశిక్షణ నేర్పించి, ఉత్తమ పౌరులుగా, ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తారని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత చైర్పర్సన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, కలసపాడు సెంట్ ఆంటోనీ స్కూల్ కస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం మరియు మదర్ థెరెసా విగ్రహమునకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తా విజయ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని 100కు పైగా స్వచ్ఛంద సేవకులను ఒక చోట చేర్చి వారికి స్ఫూర్తిదాయకంగా ఆత్మీయ జ్ఞాపకం ఇచ్చి సన్మానించడం చేపట్టిన మదర్ థెరెసా ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యయ ప్రయాసలకు తలంచకుండా ఎన్నో సమాజసేవ కార్యక్రమాలలో ఈ స్వచ్ఛంద సేవకులు ముందుంటున్నారని, అటువంటి మిమ్మల్ని సన్మానించడం మా పూర్వ జన్మ సుకృతం అని పేర్కొన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో తరించి ఉన్న సేవామూర్తులను ఎప్పటికీ మర్చిపోమని, వారి వెన్నంటి ఉంటూ ఎప్పుడు ప్రోత్సహిస్తూ ఉంటామని తెలియజేశారు. సమాజ సేవకుల కొరత ఎప్పటికీ ఉందని యువత ఇంకా ముందుకు రావాలని సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. వక్తల ఉపన్యాసం అనంతరం విచ్చేసిన స్వచ్ఛంద సేవకులు అందరికీ శాలువాతో సన్మానించి చిరు ఆత్మీయ జ్ఞాపకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుష్మ శ్రీ అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మదర్ థెరెసా ఫౌండేషన్ మెంబర్స్ చిత్తా ప్రజ్వలారెడ్డి , డాక్టర్ చిత్తా అమితారెడ్డి, భాష, కాజా రఫీ మురళి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా కట్టడానికి రైతుల భూములు ఆన్‌లైన్‌లో చూపడం లేదు

### వైసిపి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్: 2024 రబీకి సంబంధించి రైతులు పంట బీమాను కట్టడానికి మీసేవకు వెళితే అక్కడ తమ భూములు ఆన్లైన్లో చూపడం లేదని మొరపెట్టుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి వేంపల్లి ఎమ్మార్వో హరినాథ్ రెడ్డి ని కలిసి సమస్యలను వివరించారు. మీసేవ కేంద్రాల్లో వెబ్ అడంగల్లో వస్తున్నప్పటికీ అవి తీసుకొని వెళ్లి బీమా కట్టండి అని రైతులు మీసేవ సెంటర్లో అడుగుతుంటే తమ భూములు ఆన్లైన్లో చూపించడం లేదని సర్వే నెంబర్లు చూపడం లేదని బీమా ప్రీమియం కట్టడానికి వీలులేదని మీసేవ సిబ్బంది తెలుపుతున్నారని వాపోతున్నారు. వేంపల్లి మండలంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని మస్తాన్ రెడ్డి ఎమ్మార్వోను కోరారు. ఇదే విషయమై ఎమ్మార్వోను అడుగగా ఒక వేంపల్లి మండలమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఇదే సమస్య నెలకొందని పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అటు రైతుల బీమా గడువు డిసెంబర్ 15 తేదీ చివరి రోజు అని చెప్పుడడంతో చాలామంది రైతులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ చొరవ తీసుకొని రైతుల భూములు ఆన్లైన్లో చూపించే విధంగా చర్యలు చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం డిమాండ్ చేస్తుందని మస్తాన్ రెడ్డి అన్నారు.

## స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని బిజెపి చెప్పడం దుర్మార్గం -సిపిఎం




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ నందు ప్రజా సంఘాలు, యువజన సంఘాలు సిపిఎం ఆధ్వర్యంలో కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమ లేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించడాన్ని దుర్మార్గం అంటూ సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ ఖండించింది.ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమపై కేంద్ర మంత్రి ప్రకటన చాలా దుర్మార్గమని వారన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రజలను బిజెపి మోసం చేయడం తగదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వెంటనే ప్రభుత్వ రంగంలోనే కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కడపలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ స్థాపన రాయలసీమ అభివృద్ధికి 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్ ను బిజెపి 2018లో ఫిబ్రవరి 22న కర్నూల్ లో ప్రకటించడం జరిగిందన్నారు. గత 15 సంవత్సరాలుగ ఉక్కు పరిశ్రమను కడప నిర్మాణంపై హామీ ఇస్తూ వచ్చిన బిజెపి ఇలా మాట మార్చడం ఎంతవరకు సమంజసం అన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీ మద్దతు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి మేలు చేయకపోగా తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే విశాఖ ఉక్కు పరిశ్రమల ప్రైవేటుకరించేందుకు అన్ని విధానాలు ప్రయత్నిస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా కడప జిల్లాలోని నిరుద్యోగులకు, యువకులకు, కార్మికులకు, ప్రజలకు ఉపాధితో పాటు అభివృద్ధి చెందుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు,రవి.బీబీ లూర్దుమేరీ, వరలక్ష్మీ, జమాల్ ,రామచంద్రయ్య ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో అలరించిన కవి డ్యాన్స్



వేంపల్లె మేజర్‌న్యూస్ : తిరుపతి జిల్లాలోని తిరుచానూరులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో వేంపల్లెకు చెందిన కవి డ్యాన్స్ అలరించారు. శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుచానూరులోని గరుడ వాహనాలు, స్వయం భూపాలవాహనం, అమ్మవారి మాడవీధులలో కవి డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం నృత్యం చేపట్టారు. విద్యార్థులు వేసిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడ ఉన్న భక్తులను ఆకట్టుకోవడంతో పాటు అందరి మన్ననలు పొందారు. పద్మావతి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు కోలాట బృందానికి ఘనంగా సత్కరించారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న 15 బృందాలు కోలాటం, నృత్య ప్రదర్శనల్లో హాజరైనట్లు కవి డ్యాన్స్ కరస్పాండెంట్ ప్రసాద్ రావు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు తిరుచానూరులో జరిగిన కోలాటంలో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించడంతో కడప జిల్లాలోని వేంపల్లెకు గర్వకారణంగా ఉందని తెలిపారు.

# ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఉమ్మడి కడప జిల్లా వైన్స్ అండ్ బార్స్ అసోసియేషన్



కడప, మేజర్‌న్యూస్ : మద్యం అమ్మకాలపై ప్రభుత్వం చెల్లించే కమిషన్ను 9 శాతం నుంచి గెజిట్లో పేర్కొన్న విధంగా 20 శాతానికి పెంచకపోతే ఈనెల 14 నుంచి మద్యం కొనుగోలు ఆపు చేస్తామని కడప వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి మద్యం వ్యాపారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఉమ్మడి కడప జిల్లాలోని మద్యం షాపులు, బార్ల యజమానులు కడప నగరంలో గురువారం ప్రత్యేకంగా సమావేశమై కమిషన్ విషయంపై చర్చించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ ఎస్ అందుబాటులో లేక పోవడంతో సిబ్బందికి వినతి పత్రాలను వైన్ షాపు ఓనర్లు అందజేసి, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు, మద్యం అమ్మకాలపై ఇస్తున్న కమిషన్ ఏమాత్రం చాలడం లేదని, ప్రతినెల తాము ఐదు నుంచి ఏడు లక్షల రూపాయలు మేర నష్టపోవాల్సి వస్తుందని వారు స్పష్టం చేసారు. ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో ప్రభుత్వం రోజుకో కొత్త నిబంధనలు తీసుకు వస్తూ కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, అయితే కమిషన్ పెంచే విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణ మన్నారు. కమిషన్ తక్కువగా రావడం వల్ల, నిర్వహణ వ్యయం పెరిగి అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని మద్యం వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం షాపులు, బాట్ లైసెన్సు టెండర్ల సందర్భంలో ఇచ్చిన గజట్ మేరకు కమిషన్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లైసెన్స్ ఫీజులు, నిర్వహణ ఖర్చుల వల్ల తమ నష్ట పోతున్నామని ఇక వచ్చే రోజుల్లో మద్యం కొనుగోలు చేయలేమని స్పష్టం చేశారు, ప్రభుత్వం 20 శాతం కమిషన్ పెంచితే తప్ప తాము మద్యం వ్యాపారాలు చేయలేమని వ్యాపారులు తెగేసి చెప్తున్నారు. మద్యం షాపులు తెరిచి ఉచితం తప్ప కమిషన్ పెంచకపోతే కొనుగోలు చేయమని వారు ప్రభుత్వానికి విన్నవించారు. సంబంధిత శాఖ మంత్రి, ప్రభుత్వం దీనిపై తగు నిర్ణయం తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు కడప రాయచోటి రాజంపేట కమలాపురం బద్వేలు పులివెందుల బార్ వైన్ షాపుల ఓనర్లు పాల్గొన్నారు..

# నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం పరిషత్ కార్యాలయం నందు నేడు శుక్రవారం ఉదయం 10 . 30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బీ తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన జరుగును,కాబట్టి మండల సర్వసభ్య సమావేశంనకు మండలములోని ప్రభుత్వ అధికారులు, 13 గ్రామ పంచయాతీల కార్యదర్శులు ప్రజా ప్రతి నిధులు 13 గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు సర్పంచులు కోఆప్షన్ మేంబర్ , మరియు ప్రభుత్వ అన్ని శాఖల కు సంబందించిన అధికారులు తమ శాఖకు సంబందించిన వివరాలు రికార్థులతో తప్పక హాజరు కావలసినది గా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి. వారు కోరారు.

# కనకమహాలక్ష్మి పూజా కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘం నిర్వహణలో శ్రీ కనకమహాలక్ష్మి పూజ కార్యక్రమం నిర్వహించారు .అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఆర్య సంఘం అధ్యక్షులు విశ్వనాథ ప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాధా, సెక్రటరీ సుబ్రమణ్యం వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ సత్యనారాయణ మిట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మూలపల్లె యంపిపి స్కూల్ లో హెల్త్ క్యాంపు



కాశీనాయన, మేజర్ న్యూస్: కాశీనాయన మండలం మూలపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నరసాపురం పిహెచ్‌సి సిబ్బంది బీబి సిస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిం చారు, అంతే కాకుండా ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయి విద్యార్థులు వర్షంలో తిరగకుండా గొడుగులు ఉపయోగించుకోండి అని చెప్పారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిలు చంద్ర శేఖర్, భవాని, ఏఎన్ఎం హరిత, ఆశ ఓబుళమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి-సిపిఐ డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రైతుకు సాయం చేస్తామని, పెట్టుబడికి సాయం ఇస్తామని,కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన రైతులకు పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలను ఇవ్వాలని,వర్షాల వలన నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఐ మండల సమితి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల సిపిఐ మండల సమితి ముఖ్య నాయకుల సమావేశం తిరుపతి రెడ్డి కాలనీలో కేశవ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్‌లు రైతులకు నష్టపరిహారం అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గంలో కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల, అట్లూరు ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట రైతుల జాబితాను సిద్ధం చేయకుండా ఎంత మేరకు పంట నష్టం జరిగింది తెలుసుకోకుండా రైతుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో స్పష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, చెన్నయ్య, శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రంగాచారి, గురమ్మ, ఆదెమ్మ, జ్యోతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు

## ఎమ్మార్వో రమాకుమారి

చాపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నేటి నుండి జనవరి నెల 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల రెవెన్యూ అధికారి రమాకుమారి తెలిపారు.నేటి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లక్ష్మీపేట గ్రామ సచివాలయంలోను,10వ తేది ఎంపిపి స్కూల్ నేరవాడ,11వతేది పల్లవోలు గ్రామ సచివాలయం,12,13 వతేదిన గ్రామ సచివాలయం మడూరు,17వ తేది సోమాపురం సచివాలయంలోను,18వ తేది ఎంపిపి స్కూల్ మొరాయిపల్లి లోను,19వ తేది ఎంపిపి స్కూల్ పిచ్చపాడులోను,20వ తేది గ్రామ సచివాలయం చియ్యపాడు లోను, 21వ తేదీ వెంకన్నగారిపల్లె శ్రీరామ దేవాలయం దగ్గర,24 వ తేదీ గ్రామ సచివాలయం అయ్యవారిపల్లెలోనూ, 26న గ్రామ సచివాలయం చిన్న గులువలూరులోను, 27న గ్రామ సచివాలయం పెద్ద గులువలూరులోను, 28న కుచ్చుపాప రామాలయం దగ్గర,31న చాపాడు గ్రామ సచివాలయంలోనూ, జనవరి 2వ తేదీ గ్రామ సచివాలయం పెద్ద గురువలూరులోను, 3వ తేదీ గ్రామ సచివాలయం వెదురురులోను, 4వ తేదిన గ్రామ సచివాలయం బద్రిపల్లెలోనూ,7వ తేది గ్రామ సచివాలయం ఎన్. ఒబాయ పల్లె లోను, 8వ తేదీన గ్రామ సచివాలయం అల్లాడుపల్లెలోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున ప్రతి రైతు ఈ సదస్సులో పాల్గొని తమ సమస్యలను అధికార దృష్టికి తీసుకురావలసినదిగా కోరారు,

## మాకు రక్షణ లేదు: రమణారెడ్డి



కాశీనాయన, మేజర్ న్యూస్: రాయచోటిలో గురువారం ఉపాధ్యాయుడు చనిపోయిన విధానం చూస్తుంటే తమకు రక్షణ ఉందా అని కాశినాయన మండలం పిట్టిగుంట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యుడు రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా నల్ల బ్యాడ్జీలను ధరించారు. ఉపాధ్యాయులకు గౌరవం కలిగించే విధంగా ప్రభుత్వం చట్టాలను తీసుకురావాలన్నారు. ఇటువంటి ఘటనకు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. విద్యార్థులు ఫెయిల్ అయితే టీచర్లను బాధ్యులను చేయొద్దని ఆయన కోరారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ జయప్రదం చేయండి

చిట్వేలి, మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకులో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని అందులో పాఠశాల చైర్మన్‌తో పాటు మెంబర్స్ సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులందరూ పాల్గొనేలా చూసి పాఠశాల అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అలాగే పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం ఎక్కడ కూడా డ్రాప్స్ లేకుండా విద్యార్థులు అందరూ కూడా పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టడం ఆ సమావేశంలో చర్చించాలని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య తెలియజేశారు పాఠశాల అభివృద్ధి పై చర్యలు చేపట్టాలి అంటే కచ్చితంగా ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయాలు తీసుకోవాలి వారి అభిప్రాయాన్ని కనుగుణంగా ఉపాధ్యాయులు నడుచుకోవాలని అందుకు ఉపాధ్యాయులకు విద్యాశాఖ మేనేజ్మెంట్ కమిటీలు కూడా సహకరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిలు చంద్రశేఖర్ రాజేష్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# ఎస్ కే ఆర్, ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రపంచ మృత్తిక దినోత్సవం

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష

కడప, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రపంచ మృత్తిక దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ బోటని ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష , కోఆర్డినేటర్ కృష్ణవేణి బోటనీడిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం వృక్షశాస్త్రఅధ్యాపకురాలు అనురాధ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ వి సలీం భాషా మాట్లాడుతూ మృతిక చాలా విలువైనదని దానిని మనమందరము చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని మృతిక లేనిదే పంటలు లేవని ప్రస్తుతం ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగిస్తూ మృత్తిక కాలుష్యం చేస్తున్నారని తద్వారా వర్షం పడినప్పుడు నీరు భూమిలోకి ఇంకిపోవడం లేదని మొక్కలకు అందుబాటులో ఉండే కేసిక స్రేమ అందటం లేదని అతిగా ఎరువులు వాడటం వల్ల పంట దిగుబడి తగ్గిందని తెలిపారు. కాబట్టి పంచభూతాలలో ఒకటైన మృత్తికను మనమంతా కాపాడుకోవాలని తెలియజేశారు.అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ బయాలజీ గ్రూపుకు చెందిన బోటని మరియు జువాలజీ విద్యార్థినులు మృతిక సంరక్షణలో పాల్గొనాలని మృత్తిక క్రమక్షయం చెందకుండా కాపాడాలని వివరించారు అనంతరం బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున ప్ర మృతిక దినోత్సవం జరుగుతుందని దీని మొట్ట మొదటిసారిగా 2002వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సైన్స్ సైన్స్ వారు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవాలని తెలిపారు అనంతరం 2013లో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ మరియు ఐక్యరాజ్యసమితి దీనిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున



జరుపుకుంటూ అందరికీ దీనిపైన అవగాహన కల్పిస్తూ మృతికను సంరక్షించుకోవాలని తెలిపారు మృత్తిక వెథరింగ్ అనే ప్రక్రియ ద్వారా ఏర్పడుతుందని ఒక ఇంచ్ మృతిక ఏర్పడటానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని అటువంటి మృత్తికను మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు అదేవిధంగా పంటల కోసం ఎక్కువ మోతాదులలో ఎరువులను ఉపయోగించడం వల్ల మృతికలు నిస్సారమై దిగుబడులు తగ్గుతున్నాయని తెలిపారు. మృత్తికను మనం సంరక్షించు కోకపోతే భవిష్యత్తు తరాలలో పంటల దిగుబడి మరింతగా తగ్గి మాన వాళికి నష్టం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థి నులకు మృతిక ప్రాముఖ్యత పైన వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి ప్రిన్సి పల్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

# నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల వ్యాప్తంగా నేటి నుంచి జనవరి 8 తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అట్లూరు మండల ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే ఈ సదస్సుల్లో సేవలన్నీ పూర్తి ఉచితమని ప్రజలు ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించేలా చూస్తామన్నారు మండలంలోని ప్రజలందరూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు గ్రామాల వారీగా రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అందులో భాగంగా నేడు గుజ్జుల వారి పల్లెలో రామాలయం గుడి వద్ద, 9వ తేదీ వేమలూరు రచ్చబండ వద్ద, 11 తంబలగొంది గ్రామ సచివాలయం, 13 కామసముద్రం రామాలయం గుడి వద్ద,16 అట్లూరు, 17 వరికుంట అట్లూరు గ్రామ సచివాలయం వద్ద, 19 మాడపూరు గ్రామ సచివాలయం, 23 ఎస్ వెంకటాపురం కమ్యూనిటీ హాల్, 26 నల్లాయపల్లి మన్యం వారి పల్లి లో 27,28 కమలకూరు గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద జనవరి 2 కుంభగిరి గ్రామ సచివాలయం, 3 ముత్తుకూరు ఎల్లమ్మ గుడి వద్ద, 6 ఎర్రబెల్లి రామాలయం గుడి, చివరిగా జనవరి 8 వతేదీన కొండూరు రైతు భరోసా సెంటర్ లలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి భూ సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని పేర్కొన్నారు

# ఖాజీపేట వాసికి మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు




ఖాజీపేట, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవకుల దినోత్సవం సందర్భం గా పోరుమామిల్ల మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖాజీపేట వాసి మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్ కి ఘన సన్మానం నిర్వహించి మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డ్ ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు చేసిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఇబ్బంది ఏర్పడిన వెంటనే రాజకీయ నాయకులు, అధికారులు కంటే ముందుగా స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి సహాయం చేస్తూ ఉంటాయని, వారి సేవలను గౌరవించు కోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఖాజీపేట మండలంలోనీ మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణు వర్ధన్ మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఫౌండర్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, చిత్తా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

## ఆదర్శవంతంగా తంబళ్లపల్లె అంగన్వాడి కేంద్రం




తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం చిన్నారుల సంరక్షణలో ఆదర్శవంతంగా ఉందని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి కొనియాడారు. గురువారం ఆయన అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారుల హాజరు, రికార్డులు, పౌష్టికాహారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను పరిజ్ఞానం, జ్ఞాపకశక్తి పై ఆరా తీసి వారిని ఆప్యాయం గా పలక రించారు. చిన్నారులతో బాటు బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని వారి ఆరోగ్యం పట్ల సంబంధిత వైద్య సిబ్బందిచే తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు మాతా శిశు సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. అనంతరం తల్లులకు పౌష్టికాహార ప్యాకెట్లను అంగన్వాడీలకు అందజేశారు. ఆయన వెంట ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, అంగన్వాడి కార్యకర్తలు ఉమాదేవి, సరస్వతి, ఆయాలు ఉన్నారు.

# రెవెన్యూ గ్రామసభల్లో రైతుల సమస్యలు పరిష్కరించుకోవాలి

వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలో నేటి నుండి జనవరి 8 వరకు రెవిన్యూ గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ శ్రావణి పిలుపునిచ్చారు మండలంలోని రైతుల భూ తగాదాలు భూ సమస్యలు పరిష్కారం చేయడానికి రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అందులో మీ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు మీ సమస్యలు 45 రోజుల్లో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎజాజ్ అహ్మద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎంఈఓ త్యాగరాజు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఉర్దూ ఉన్నత పాఠశాలలో మృతిచెందిన ఉపాధ్యాయుడు ఎజాజ్ అహ్మద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎం ఈ ఓ త్యాగరాజు కోరారు. గురువారం ఎంఆర్సి లో ఉపాధ్యాయులు అజాజ్ అహ్మద్ మృతిని ఖండిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ప్యాప్టో ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులు మౌనం పాటించి సంతాపం వెలిబుచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసి సంఘటనకు కారణమయిన దోషులను వెంటనే శిక్షించి ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

## సబ్ కలెక్టర్ వైకోమ్ నదియా దేవి

రాజంపేట, మేజర్ న్యూస్‌బీ రాజంపేట డివిజన్ ప్రజలందరూ డిసెంబర్ 6 నుండి జనవరి 8వ తేదీ వరకు జరిగే రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల యొక్క భూ సమస్యలను, సర్వే సమస్యలను పరిష్కరించుటకు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, కావున మండలంలో గ్రామంలో జరుగు రెవెన్యూ సదస్సుల తేదీలలో మీరు సమస్యలు తెలుపుటకు వీలుగా మరియు పరిష్కరించుకునేందుకు వీలుగా మీ గ్రామంలో రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వమే ప్రజల చెంతకు వస్తుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకుని రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆమె తెలియజేశారు.

# కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగ పరచుకోండి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో త్రిపురవరం గ్రామం నందు గురువారం నాడు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాల గురించి రుణాల గురించి ప్రధానమంత్రి పెట్టినటువంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి , లోన్స్ గురించి డిజిటల్ లావాదేవీల గురించి సైబర్ నేరాల గురించి అందరూ అవగాహన ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో వీటన్నిపైన అవగాహన కోసం ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు మాటల ద్వారా ,పాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా, గ్రామ ప్రజలకు చాలా చక్కగా తెలియజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సందీప్, యానిమేటర్ కుళ్ళయమ్మ, బ్యాంక్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.